


వరంగల్ వార్త

వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు

గురువారం 29, డిసెంబర్ 2022 16 పేజీలు


## ప్రశాంతంగా ముగిసిన రాష్ట్రపతి

# రామప్ప పర్యటన

**స్వాగతం పలికిన మంత్రులు, కలెక్టర్, ఎస్పీ**

**దేవాలయంలో రుద్రేశ్వరుడిని దర్శించుకున్న రాష్ట్రపతి**

**ఆలయంలో ప్రత్యేక పూజలు**

**రామప్ప దేవాలయంలోని శిల్పకళా సంపద అద్భుతం.. భారత దేశం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము**

ములుగు, డిసెంబర్ 28, ప్రభాతవార్త : భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రామప్ప దేవాలయం సందర్శన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఉదయం భద్రాచలం రాములవారిని దర్శించుకొని ఆమె హెలిక్యాప్టర్‌లో మధ్యాహ్నం 2.55 గంటలకు రామప్పకు చేరుకున్నారు. రాష్ట్రపతి తో పాటు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డిలకు స్త్రీ శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య, ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ స్వాగతం పలికారు. హెలీప్యాడు నుండి రాష్ట్రపతి దేవాలయానికి చేరుకోగా రాష్ట్రపతి బృందానికి మంత్రులు శ్రీనివాస్ గౌడ్, ఎర్రబెల్లి దయాకర్ రావు, పల్లా రాజేశ్వర్ రెడ్డిలు స్వాగతం పలికారు. రామప్ప దేవాలయానికి చేరుకొని రుద్రేశ్వరుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్రపతికి వేద పండితులు ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందజేశారు.





2 లో..



వివరాలు 2 లో..

# కంచె చేను మేసింది

**రికార్డులు మాయం...?**

**పాత రికార్డులు లేవంటున్న అధికారులు**

**రికార్డుల మాయంలో విశ్రాంతి వీఆర్వో పాత్ర**

**రైల్వే అధికారులను పక్కదోవ పట్టిస్తున్న రెవెన్యూ అధికారులు**

**రైల్వే భూమి కబ్జాపై ఎంఆర్‌పిఎస్ నాయకులు ఫిర్యాదు**

ప్రభాతవార్త ప్రతినిధి- వరంగల్: రెవెన్యూ అధికారుల దుస్సహనానికి మరో మచ్చు తునక ఇది. అక్రమార్కులకు అధికారుల అండ మెండుగా ఉందనడానికి ప్రత్యక్ష నిదర్శనం ఇది. రైల్వే భూమి కబ్జా చేయడంలో తమకెవ్వరు సాటి లేరంటూ స్వామిభక్తిని మరోసారి చాటుకున్న వైనం. వరంగల్ జిల్లా నెక్కొండ మండలం రెవెన్యూ అధికారుల ఆగడాలకు అంతులేకుండా పోతుంది. ప్రభుత్వ భూములు కబ్జాలపై దృష్టి సారించడంలో విఫలం అయ్యారు. రైల్వే భూమిని కబ్జా చేసినా వ్యాపార వేత్తకు వారి యొక్క అండ మెండుగా ఉంది.



## దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి

# ఓటర్ కార్డు అందాలి

**అధికారులను ఆదేశించిన కలెక్టర్ కె. శశాంక**

మహబూబాబాద్, ప్రభాతవార్త: ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఓటరు కార్డు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో స్పెషల్ సమ్మర్ రివిజన్ కార్యక్రమం క్రింద చేపట్టిన ఓటరు జాబితాపై అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్టల్ ద్వారా పంపిణీ చేసిన కార్డులను లబ్ధిదారులకు అందేలా చూడాలన్నారు.

2లో...



## మనబడి నాణ్యత లోపం పనులపై

# కలెక్టర్ ఆగ్రహం

**- నిర్ధేశించిన సమయంలోగా పనులు పూర్తిచేయాలి**
**- జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**

బచ్చన్నపేట, డిసెంబరు28 ప్రభాతవార్త : కొడ్వటూరు ప్రాథమిక పాఠశాలలో చేపట్టిన పనులలో నాణ్యతా లోపంపై జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య కొడ్వటూరు గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో పైలెట్ ప్రాజెక్టులో భాగంగా చేపట్టే మన ఊరు మనబడి అభివృద్ధి పనులపై ఆకస్మికంగా తనిఖీ చేశారు.




2 లో..

# ప్రశాంతంగా ముగిసిన రాష్ట్రపతి రామప్ప పర్యటన

మొదటి పేజీ తరువాయి...

మేడారం సమ్మక్క సారలమ్మ పూజారులు రాష్ట్రపతికి, గవర్నర్‌లకు సమ్మక్క సారలమ్మల చీరలను అందించి పసుపు కుంకుమలు ఇచ్చారు. ఆలయ విశిష్టతను, నిర్మాణాన్ని, శిల్ప కళాసంపదను, యునెస్కో గుర్తింపు కోసం తయారు చేసిన డోసియర్ వివరాలు, వరల్డ్ హెరిటేజ్ బాడి విధించిన నిబంధనలు, తదితర అంశాలను రాష్ట్రపతికి కాకతీయ హెరిటేజ్ ట్రస్టు కన్వీనర్ పాండు రంగారావు రాష్ట్రపతికి వివరించారు. రామప్ప శిల్ప కళా సంపద ఎంతో అద్భుతంగా ఉందని ఆమె పొగిడారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదిక వద్ద 62 కోట్ల రూపాయలతో ప్రసాద్ స్కీం పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వేదిక పై రాష్ట్రపతి, గవర్నర్, మంత్రులు ఆశీనులు కాగా సాంస్కృతిక ప్రదర్శనలు ముఖ్య అతిథులను, వీక్షకులను ఆకట్టుకున్నాయి. పరమశివుని పై పరంపరా బృందం చేసిన ప్రదర్శన ఆధ్యాత్మిక భావన కలిగించింది. మన సంస్కృతిని చాటే విధంగా కొమ్ముకోయ కళాకారుల బృందం సమ్మక్క సారలమ్మ ప్రదర్శన ఆకట్టుకుంది. అనంతరం బ్రహ్మం ఒక్కటే పర బ్రహ్మం ఒక్కటే అనే అన్నమాచార్య గీతం పై కళాకారులు ప్రదర్శన చేశారు.



తదనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి కార్యక్రమం ముగించారు. ఈ కార్యక్రమంలో ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్, ఎమ్మెల్యే సీతక్క, ఆర్డీఓ కూతాటి రమాదేవి, ములుగు ఏఎస్పీ సుధీర్ ఆర్ కెకాన్, డిపిఓ వెంకయ్య లు పాల్గొన్నారు. రాష్ట్రపతి సాయంత్రం 4. 23 నిమిషాలకు కలెక్టర్ కృష్ణ ఆదిత్య, ఎస్పీ సంగ్రామ్ సింగ్ రాష్ట్రపతికి వీడ్కోలు పలికారు.





## రామప్ప పర్యటలో భారత రాష్ట్రపతికి

### స్వాగతం పలికిన కలెక్టర్ ఎస్.క్రిష్ణ ఆదిత్య

### ఐటిడీఏ పీఓ అంకిత్, ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్



**ములుగు, డిసెంబర్ 28, ప్రభాతవార్త :** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని బుధవారం సందర్శించారు. మధ్యాహ్నం 2.55 నిమిషాలకు ఆమె హెలిక్యాప్టర్‌లో రామప్పకు చేరుకోగా హెలీ ప్యాడ్ వద్ద జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య, ఐటిడిఏ పీఓ అంకిత్, ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్‌లతో పాటు ఇతర ప్రజా ప్రతినిధులు స్వాగతం పలికారు. రాష్ట్రపతి వెంట తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళి సై సౌందర్య రాజన్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి వర్యులు సత్యవతి రాథోడ్ తదితరులు ఉన్నారు.

# కంచె చేను మేసింది

మొదటి పేజీ తరువాయి...

సర్వే నెంబర్ 85లో 33 గుంటల రైల్వే భూమిని 1957వ సంవత్సరంలో ల్యాండ్ అక్యూపేషన్ చేయడం జరిగింది. ఇట్టి భూమిపై కన్నేసిన వ్యాపార వేత్త విశ్రాంత వీఆర్వో చేతివాటంతో భూమిని పట్టా చేసుకోవడం జరిగింది రికార్డులు మాయం... మండలంలోని భూ రికార్డులు రెవిన్యూ కార్యాలయాల్లో మాయమయ్యాయని రెవిన్యూ అధికారులు బహిరంగంగానే చెబుతున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో భూ రికార్డులు భద్రపరిచే విషయంలో రెవిన్యూ అధికారులు నిర్లక్ష్యం వహించడంలో మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రెవిన్యూ కార్యాలయాల్లోని భూ రికార్డులు మాయం అవ్వడానికి ప్రధాన కారణం విశ్రాంత వీఆర్వో భూ రికార్డులు మాయం చేసినట్లు మండల ప్రజలు వాపోతున్నారు. రికార్డుల మాయం వెనుక ప్రభుత్వ భూములను పట్టాలు ఎక్కించడానికే ఆ రికార్డులు మాయం చేసినట్లు ఉందని పలువురు తెలుపుతున్నారు.

**సర్వేలో అధికారుల చేతివాటం...** సర్వే నెంబర్ 85లో 33 గుంటల భూమిని ల్యాండ్ అక్యూపేషన్ ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేయగా ఇట్టి భూమిని బడా వ్యాపారి పట్టాలు చేయించుకున్నారు. అధికారులు సర్వేకు రాగా స్థానిక రెవిన్యూ అధికారులు వ్యాపార వేత్త చేతిలో ధన బలానికి దాసోహం కాగా హద్దులను తప్పుడుగా చూపించి భూమి యొక్క సర్వేలు కూడా పక్కదారి పట్టిస్తున్నారు. భూ రికార్డుల్లో 33 గుంటల భూమి ల్యాండ్ అక్యూపేషన్‌లో తీసుకోగా రైల్వే మూడో లైన్ కొరకు ప్రభుత్వమే పది గుంటల భూమిని కొనుగోలు చేయనుందని రెవిన్యూ అధికారులు వ్యాపార వేత్తకు అండగా కితాబు ఇస్తున్నారు. ఈ వ్యాపారవేత్త



చేతివాటంలో రెవిన్యూ అధికారులు దాసోహం అయ్యారు.

**రైల్వే భూమి కబ్జాపై టిఎస్ఎంఆర్‌పిఎపిఎస్ నాయకుల ఫిర్యాదు...** రైల్వే భూమి కబ్జాపై బుధవారం వెలువరించిన శీర్షికన స్పందించిన టిఎస్ఎంఆర్‌పిఎస్ నాయకులు వడ్లూరి కుమారస్వామి నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి స్థానిక తహసీల్దార్‌కు ఫిర్యాదు చేయడం జరిగింది. మండల కేంద్రంలోని దళితుల ప్రధాన రహదారి, ల్యాండ్ అక్యూపేషన్ అయిన 33 గుంటల రైల్వే భూమిని కొంత మంది వ్యాపారులు ఆక్రమించుకున్నారు. కావున ఆ వ్యాపారుల యొక్క భూ పట్టాలను ల్యాండ్ అక్యూపేషన్ అయిన భూమిని క్యాన్సల్ చేయాల్సిందిగా ఎంఆర్‌పిఎస్ నాయకుడు వడ్డూరి కుమారస్వామి కోరారు.

**తహసీల్దార్ డీఎస్ వెంకన్ననను వివరణ కోరగా...** రైల్వే భూమి కబ్జాపై బుధవారం వచ్చిన కథనం ప్రకారం తహసీల్దార్ డీఎస్‌వెంకన్నను చరవాణితో సంప్రదించగా వారు స్పందించలేదు. ఇట్టి భూమిపై విచారణ చేపట్టి రైల్వే భూమి కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు, పలువురు కోరుతున్నారు.





## మనబడి నాణ్యత లోపం పనులపై కలెక్టర్ ఆగ్రహం

మొదటి పేజీ తరువాయి...



మన ఊరు మనబడి కార్యక్రమంలో చేపట్టేపనులు వేగంగా నాణ్యతా ప్రమాణాలతో నిర్ధేశించిన సమయంలో పూర్తిచేయాలన్నారు. జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అన్నారు. బుధవారం మండలంలోని కొడ్వటూరు గ్రామంలో పైలెట్ ప్రాజెక్టులో భాగంగా చేపట్టే మన ఊరు మనబడి అభివృద్ధి పనులను అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల ఆవరణలో గ్రీనరీ, పవర్ ప్లాంటేషన్, గేటు నేమ్‌బోర్డ్స్ తదితర గ్రౌండ్ పనులను వెంటనేపూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కొడ్వటూరులో జరుగుతున్న పనులను అందరు ఆదర్శంగా తీసుకుని పనిచేయాలన్నారు. అనంతరం పాఠశాల ఆవరణంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. పిల్లలకు అందిస్తున్న ఆహారం విద్యాబోధనలు క్లాస్‌రూమ్, కిచెన్‌గదిని పరిశీలించారు. శిథిలావస్థలో ఉన్న డోర్లు వెంటనే తీసివేసి కొత్తడోర్ వేయాలన్నారు. పిల్లలకు అందించే ఆహారంలో పక్కాగా మెనూ ప్రకారం అమలు చేయాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము సంబంధిత ఈఈ మంగీలాల్, ఎఈ హనుమంతు, తహసీల్దార్ వినయలత, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాము, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరుణ, అంగన్‌వాడీ టీచర్లు సిబ్బందిత తదితరులు పాల్గొన్నారు.



# దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఓటర్ కార్డు అందాలి

మొదటి పేజీ తరువాయి...

ప్రతి నెల కింది స్థాయిలో ఓటర్ల జాబితాపై సమీక్షించాలని, పోలింగ్ కేంద్రాల వారిగా నియమింపబడిన బిఎల్వోలను శాశ్వత ఉద్యోగులుగా నియమించుకోవాలన్నారు. నియెజకవర్గ పరిధిలో ఫారం 7 ధరఖాస్తు ఫారాలను సమగ్రంగా పరిశీలించి, జనవరి 3వ తారీఖు లోగా ఓటర్ల జాబితా ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్, ఆర్డీవోలు కొమురయ్య, రమేష్, తహశీల్దార్లు, ఎలక్షన్ సెక్షన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# చికిత్స పొందుతూ ఇద్దరు వ్యక్తులు మృతి

**చెన్నారావుపేట, డిసెంబర్ 28, ప్రభాతవార్త**

చికిత్స పొందుతూ ఇద్దరు వ్యక్తులు మృతిచెందిన సంఘటన మండలంలోని బుదవారం నెలకొంది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని పాపయ్యపేట గ్రామ శివారు బీసీ కాలనికి చెందిన భూక్య సోమ్లా(55) అనే రైతు మూడు ఎకరాల భూమిలో పంటలు సాగు చేశాడన్నారు. పంటల సాగులో నష్టం వాటిల్లి రూపాయలు మూడు లక్షలు అప్పు అయిందన్నారు. తెచ్చిన అప్పు తీరక పెట్టుబడికి డబ్బులు రాక కొద్ది రోజులుగా తీవ్ర మనస్థాపానికి గురయ్యాడన్నారు. ఈ క్రమంలోనే మంగళవారం సాయంత్రం ఇంట్లో



ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డారన్నారు. వెంటనే నర్సంపేటలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరళించగా చికిత్స పొందుతూ మృతి చెందాడన్నారు. మృతు డికి కొడుకు, కూతురు భార్య ఉన్నారన్నారు. కుమారుడు స్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ ఎల్లయ్య తెలిపారు.

**కాంగ్రెస్ నాయకుల పరామర్శ....**

కాగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయ కులు గ్రామానికి



చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి నివాళ్లర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్, జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి, ఇంద్రసేనారెడ్డి తదితరులు ఉన్నారు.

**ఉప్పరపల్లిలో...**

కాగా మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన చిలుపాక అనిల్ అనే వ్యక్తి(30) పేయిం టర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకునే వాడన్నారు. పేయింటర్‌గా వచ్చిన డబ్బులు సరిపోకా కొద్ది రోజులుగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ క్రమంలో అప్పులు అధికమై కుటుంబాన్ని పోషించలేక మంగళవారం సాయంత్రం ఆత్మహత్యకు పాల్పడ్డారన్నారు. వెంటనే వరంగల్‌లోని ఎంజిఎంకు తరళించగా చికిత్స పొందుతూ మృతిచెందాడన్నారు. మృతుడికి ఇద్దరు కుమారులు భార్య ఉన్నారు. కాగా మృతుడి తండ్రి సాంబయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సూర్యనారాయణ తెలిపారు.

# సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరించాలి

**ఎనుమాముల ఎస్సై శ్రీకాంత్**

**వరంగల్ క్రైం ప్రభాతవార్త డిసెంబర్ 28:** సమాజం పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఏనుమాముల పోలీస్ స్టేషన్ పరిధిలోని బాలాజీనగర్ కాలనీలో వరంగల్ పోలీస్ కమిషనర్ ఎ.వి రంగనాథ్, ఎసీపి.ఎ నరేష్ కుమార్ ఆదేశాల మేరకు ఏనుమాముల ఎస్సై శ్రీకాంత్ అధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలు, చదువు, బాల్యవివాహలు, బాల కార్మికుల, డయల్ 100, గుట్కా, గంజాయి, డ్రగ్స్, సీసీ కెమోరాల ఉపయోగాలు, మూఢనమ్మకాలు మ్యాజిక్ షో, చెడు వ్యసనాలపై అవగాహణ కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీకాంత్ మాట్లాడుతూ యువత మత్తుకు బానిసలు కావొద్దని, సామాజిక అంశాలపై, సైబర్ నేరాలపై 1930సైబర్ టోల్ నంబర్ గురించి అవగాహన పెంచుకుని కుటుంబ సభ్యులకు, సన్నిహితులకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్దానిక డివిజన్ కార్పొరేటర్ తూర్పాటి సారయ్య, హెడ్ కానిస్టేబుల్ ఎల్లాగౌడ్, విలియమ్,



వెంకటేశ్వర్లు కళాబృందం ఇంచార్జి ఎ.ఎస్.ఐ నాగమణి, రత్నయ్య, శ్రీనివాస్, నారాయణ, విక్రమ్ రాజ్, చిరంజీవి, కాలనీ ప్రజలు తదితరుల పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్‌పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**శాయంపేట, డిసెంబరు 28 ప్రభాతవార్త :**

138ఏళ్ల సుదీర్ఘ చరిత్రకలిగిన కాంగ్రెస్‌పార్టీ దేశంకోసం పుట్టిన పార్టీ అని టీపీసీసీ సభ్యులు, భూపాపల్లి నియోజకవర్గ కాంగ్రెస పార్టీమండల శాఖ ఆధ్వర్యంలో జరిగిన 138వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని జెండాను ఆవిష్కరించారు. అనంతరం జీఎస్ఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దేశంకోసం పుట్టిన పార్టీ అని, కాంగ్రెస్‌పార్టీకి 138ఏళ్లసుదీర్ఘ చరిత్ర ఉందని గుర్తుచేశారు. స్వాతంత్రం కోసం పోరాటం చేసిన కాంగ్రెస్‌పార్టీ అంతకుముందే దేశం కోసం ఎంతోశ్రమించిందన్నారు. శాంతియుత పోరాటంతోనే ఏదైనా సాధించవచ్చునని, ప్రపంచానికి గొప్ప మెసేజ్ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. కాంగ్రెస్ శ్రేణులు రాబోయే రోజుల్లో పార్టీని అధికారంలోకి తెచ్చి ప్రజలకు



అండదండలుగా ఉండాలని అన్నారు. వేడుకల్లో మండలపార్టీ అధ్యక్షుడితోపాటు కాంగ్రెస్ నాయ కులు, గ్రామాల అధ్యక్షులు, పాల్గొన్నారు.

# అఖిలభారత పద్మశాలీ మహిళా ఉపాధ్యక్షురాలుగా పద్మ



**శాయంపేట, డిసెంబరు 28 ప్రభాతవార్త :**

గ్రామంలోని భక్తమార్కండేయ ఆలయ కమిటీ చైర్మన్ బాసాని సూర్యప్రకాష్ సతీమణి బాసాని పద్మను అఖిలభారత పద్మశాలి మహిళా విభాగం ఉపాధ్యక్షురాలుగా ఎంపికచేసినట్లు అఖిలభారత పద్మశాలి అధ్యక్షుడు కందగట్ల స్వామి బుధవారం ప్రకటించారు. ఈమేరకు ఆమెను అఖిలభారత పద్మశాలి అధ్యక్షుడు స్వామి అఖిలభారత మహిళ అధ్యక్షురాలు వనం దుశాంతల, మహిళా నాయకురాలు చిలువేరు సునీత, మిరియాల విశ్వరేఖ శాలువా పుష్పగుచ్చాలతో సన్మానించి అభినందించారు. తన ఎంపికకు సహకరించిన ప్రతీ ఒక్కరికి పద్మ కృతజ్ఞతలు తెలియచేశారు.

## నేరాలు-దారుణాలు



# పశుగ్రాసం దగ్ధం.. తప్పిన ప్రాణాపాయం



**చెన్నారావుపేట, డిసెంబర్ 28, ప్రభాతవార్త**

పశుగ్రాసం దగ్ధమై ప్రాణాపాయం తప్పిన సంఘటన మండలం లోని పాతముగ్దుం పురం గ్రామ సమీపం లో బుదవారం సాయ ంత్రం నెలకొంది. ఇందుకు సంబందించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. నాంపెల్లి వీరయ్యకు చెందిన పశుగ్రాసాన్ని అతని సోదరుడు నాంపల్లి మల్లయ్య తీసుకు వెళ్లేందుకు పొలం వద్దకు వెళ్లాడన్నారు. మండలంలోని గొల్లబామతండాకు చెందిన మాలోతు కృష్ణ, ట్రాక్టర్‌లో పశుగ్రాసాన్ని నింపారన్నారు. ఇదే క్రమంలో సమీపంలో ఉన్న అక్కల్‌చెడ గ్రామానికి చెందిన మాలోతు బీమా అనే వ్యక్తి పొలంలో గడ్డిని కాలుస్తున్నాడన్నారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు మంటలు వచ్చి ట్రాక్టర్ లోడ్‌తో ఉన్న గడ్డికి అంటుకున్నాయన్నారు. దీంతో ట్రాక్టర్ డబ్బాతో పాటు పశుగ్రాసం పూర్తిగా కాలిపోయిందన్నారు. వీటి విలువ సుమారు 70వేలు ఉంటుందన్నారు. కాగా అదే సమయంలో రైతులు అప్రమత్తం కావడంతో పెనుప్రమాధం తప్పిందన్నారు. ఇందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలంటూ బాదితుడు కోరుతున్నారు.

# గోల్లపల్లి గ్రామపంచాయతీ రికార్డుల పరిశీలన




**దుగ్గొండి, డిసెంబర్ 28, ప్రభాతవార్త**

మండలంలోని గొల్లపల్లి గ్రామ పంచాయతీ రికార్డులను ఎంపివో శ్రీధర్‌గౌడ్ బుదవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఇంటి నల్లా పన్నులు, ఇంటి పన్నులు వంద శాతం వసూలు అయ్యే విధంగా చేయాలన్నారు. గ్రామపంచాయతీ రికార్డులు పూర్తి స్థాయిలో రాయాలన్నారు. గ్రామంలో పారిశుద్ధ్య పనులపై సిబ్బంది దృష్టి పెట్టాలన్నారు. డ్రైనేజి కాల్వలను రోడ్డుకు ఇరువైపులా పిచ్చిమొక్కలను లేకుండా చూసుకోవాలన్నారు. కరోనా వైరస్ రాకుండా తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి దిలీప్‌కుమార్‌లు ఉన్నారు.

పరకాల వార్త

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

రాయపర్తి, డిసెంబర్ 28, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల కేంద్రలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జెండాను మండల పార్టీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోతు హమ్యానాయక్, మండల పార్టీ అధ్యఓఉడు మాచర్ల ప్రబాకర్ మాట్లాడుతూ 1885 డిసెంబర్ 28న అఖిల భారత కాంగ్రెస్ పార్టీని మాజీ బ్రిటీఫ్ అధికారి ఏఓ హ్యూమ్ స్థాపించారు. భారతదేశ స్వాతంత్ర్య కోసం ఈ పార్టీలో ఎందరో మహానుభావులు శ్రమించారు. వారిలో మహాత్మగాంధీ బిఆర్ అంబేద్కర్ మొదలగు అనేక మంది ఇందులో సభ్యులుగా ఉండి దేశానికి ఎంతో సేవ చేశారు. 138 ఏండ్ల



మహత్తర చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ, భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాడింది. కాంగ్రెస్ పార్టీ మహాత్మగాంధీ, నెహ్రూ నాయకత్వంలో దేశవ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహించి దేశం నుండి ఆంగ్లేయులను తరిమి కొట్టిన పార్టీ కాంగ్రెస్, 1947లో స్వాతంత్ర్యం వచ్చిన తరువాత భారతదేశంలో ఎక్కువ సమయం(49 సంవత్సరాలు) అధికారంలో ఉన్న పార్టీ అన్ని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికై అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి బడుగుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచినా పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కూడా కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సరికొండ కృష్ణారెడ్డి, మచ్చ నిలయ చిర్ర మల్లయ్య, కోతి వీరన్న, కుంట రమేష్, ఇల్లందుల భగవాన్, వెంకటరాజ్యం, ప్రభాకర్ రామ్మూర్తి, యాకోబు, బూడిద రవి, వినోద్, తీగల సాయిలు, రాజేంద్రప్రసాద్, కోమల సింగ్, కొమురయ్య, తదితర ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఎర్రబెల్లిని కలిసిన మహిళా సంఘం సభ్యులు

రాయపర్తి, డిసెంబర్ 28, ప్రభాతవార్త



రాయపర్తి మండలం రామన్నగడూఎం గ్రామానికి చెందిన సర్పంచ్, ఐకేపి మహిళా సంఘము సభ్యులు, గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు బుదవారం హన్మకొండ మంత్రి క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి అండర్ ఆర్డబ్ల్యూఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుని కలిసి గ్రామానికి మినీ ఫంక్షన్ హాల్, ఐకేపీ వీవో భావనను మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సానుకూలంగా స్పందించి వారికి హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రెంటాల గోవర్ధన్‌రెడ్డి, మండల పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు సరికొండ నవల, మాజీ ఎంపిటిసి కంది ప్రభాకర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు రాజురెడ్డి, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్టీసి సేవలను వినియోగించుకోవాలి

రాయపర్తి, డిసెంబర్ 28, ప్రభాతవార్త



ప్రయాణికుల ఆర్టీసి సేవలను వినియోగించుకోవాలని సర్పంచ్ గారే నర్సయ్య కోరారు. బుధవారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో తొర్రూరు ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో ప్రజల వద్దకే ఆర్టీసీ సేవలు అనే అంశంపై ప్రయాణికుల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక సర్పంచ్ గారే నర్సయ్య పాల్గొని మాట్లాడారు. ఆర్టీసి బస్సులో ప్రయాణం సురక్షితంగా ఉంటుందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ 90 ఏళ్ళుగా సురోఇత సేవలు అందిస్తు ప్రజా జీవితంలో ప్రధాన భాగమైన ప్రజా రవాణా సంస్థ టిఎస్ఆర్టిసి ప్రజల మనస్సులు గెలుచుకుందని అన్నారు. అనంతరం తొర్రూరు ఆర్టీసి డిపో మేనేజర్ పరిమళ మాట్లాడుతూ వివాహాది శుభకార్యములకు ఆర్టీసి సౌకర్యం కల్పిస్తామని అన్నారు. ఆర్టీసి బస్సుల్లో వికలాంగులకు 50 శాతం రాయితిని కల్పిస్తున్నామని అన్నారు. అవకాశాన్ని వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఐత రామచందర్, ఆర్టీసిఏఎం బోయస్‌కుమార్, బీఆర్ఎస్ గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందురామ్, యాదవ్, బందెల వెంకట్రామ నర్సయ్య, లక్కం సురేష్, ఉబ్బని సింహాద్రి, ఐత రవి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేయాలి

**- ఎంపిడివో చక్రాల సంతోష్‌కుమార్**

పర్వతగిరి, డిసెంబర్ 28, ప్రభాతవార్త

తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణాలను అన్ని గ్రామపంచాయతీలలో ఏర్పాటు చేయాలని ఎంపిడివో చక్రాల సంతోష్‌కుమార్ అన్నారు. పర్వతగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు సమీక్ష సమావేశం నిర్వహించారు.



## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

పర్వతగిరి, డిసెంబర్ 28, ప్రభాతవార్త



పర్వతగిరి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ 138 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుండి పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చి బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచిందన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు పేద విద్యార్థులకు ఎన్నో పథకాలు తీసుకొచ్చి పేదరిక నిర్మూలన కాంగ్రెస్ పార్టీ ఎనలేని కృషి చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు అనిల్ రావు, గ్రామ టౌన్ అధ్యక్షుడు కుసం రామ్‌చందర్, వర్ధన్నపేట యూత్ అధ్యక్షులు కొమ్ము రమేష్, మండల ఎస్సీ సెల్ కన్వీనర్ నరకుడు రవీందర్, మండల వాయిద్య సెల్ అధ్యక్షులు ఉడుతల కృష్ణ, ఉపాధ్యక్షులు దేవరాజు, రావూరు గ్రామ పార్టీ అధ్యక్షులు రవీందర్, మండల బీసీ సెల్ నాయకులు కంటెం సధాకర్, మండల యూత్ నాయకులు నరెడ్ల సంతోష్ కుమార్, వెంకన్న, బాబు, రెడ్యా నాయక్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి : ఎన్డీ

ములకలపల్లి, డిసెంబర్ 28 ప్రభాతవార్త :



పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వమే పంట కొనుగోలు చేయాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పాల్వంచ సబ్ డివిజన్ నాయకులు సవాళ్ల ఆదినారాయణ అన్నారు. బుధవారం మండల పరిధిలోని కమలాపురంలో ముదిగొండ మల్లయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో రైతులు రెక్కలు ముక్కలు చేసుకుని రాత్రింబవళ్లు కష్టపడి పంటలు పండిస్తే ఆ పంటలకు గిట్టుబాటు ధర లేనికారణంగా రైతులు ఆత్మహత్యలు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, పెట్టుబడులకు అప్పుతు తీసుకువచ్చి తలతాకట్టు పెట్టి పంటలు పండిస్తుంటే అప్పులు తీరక, గిట్టుబాటు ధరలేక, భార్యా పిల్లలకు కనీసం బువ్వ పెట్టలేని పరిస్థితుల్లో ఆత్మహత్యలకు పాల్పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించి పంటను ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీ సబ్ డివిజన్ నాయకులు ముదిగొండ మల్లయ్య, పొడుగు నర్సింహారావు, రవి, వంకా సురేష్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

## దివ్యాంగుల సేవా సంఘం మండల అధ్యక్షులుగా బర్ల బాబు

పర్వతగిరి, డిసెంబర్ 28, ప్రభాతవార్త



దివ్యాంగుల సేవా సంఘం మండల అధ్యక్షులుగా బర్ల బాబును ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు దివ్యాంగుల సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎండి మహబూబ్‌అలీ తెలిపారు. ఈ సందర్భంగా బర్లబాబు మాట్లాడుతూ దివ్యాంగుల హక్కుల సాధనకై కృషి చేస్తానని దివ్యాంగుల జీవితాల్లో వెలుగు నింపేందుకు దివ్యాంగుల సేవా సంఘం అండగా ఉంటుందని అన్నారు. ఈ నియామకానికి సహకరించిన దివ్యాంగుల సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గౌని యాదగిరి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నమమేష్, ఉపాధ్యక్షులు మదార్ పాషా కృతజ్ఞతలు తెలిపారు.

## ముగిసిన అయ్యప్పల మండల పూజా మహోత్సవాలు

పాల్వంచ, డిసెంబర్ 28 - ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలోని ప్రసిద్ధి చెందిన దేవాలయంగా కీర్తించబడుతున్న పాల్వంచ అయ్యప్పస్వామి దేవాలయంలో రెండు రోజులుగా నిర్వహించిన మండల పూజా మహోత్సవాలు బుధవారంతో ముగిశాయి. చివరిరోజు ఆలయంలో పూజారి బృందావనం నరసింహమూర్తి ప్రత్యేక పూజలు చేరశారు. కమిటీ సభ్యులు కొత్వాల శ్రీనివాసరావు, కాల్వ భాస్కర్‌రావు, మేడిది సంతోష్‌గౌడ్, బందెల శ్రీనివాస్, బండి లక్ష్మణ్, మిర్యాల కమలాకర్‌లు పాల్గొన్నారు.

## టీయూడబ్ల్యూజే తొలి నూతన కార్యవర్గ సమావేశం

లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 28 - ప్రభాతవార్త:

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం హెచ్ 143 తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ తొలి నూతన కార్యవర్గ సమావేశం లక్ష్మీదేవిపల్లి మండలంలోని లోతువాగు రైతు వేదిక ప్రాంగణంలో టీజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు కల్లోజి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. జనవరి 8,9,10 తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించే యూనియన్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని, జిల్లాలోని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, అక్రిడిటేషన్లు ఇప్పించాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. టెంజు జిల్లా అధ్యక్షుడు వట్టికొండ రవి, ఎండీ షఫీ, నరసింహారావు, వాసు, చంద్రగ నరసింహారావు, లక్ష్మణ్, రామకృష్ణ, సైదులు, అఫ్జల్ పఠాన్ పాల్గొన్నారు.

## భారత రాష్ట్రపతిని కలిసిన బీజేపీ రాష్ట్ర నాయకులు

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 28:*



భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము భద్రాచలం పర్యటనకు విచ్చేసిన సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు.

## మణుగూరు డిగ్రీ కళాశాలను సందర్శించిన రాష్ట్ర గురుకులం సెక్రటరి రోనాల్డ్‌రోస్

*భద్రాచలం ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర గురుకులం సెక్రటరీ రోనాల్డ్ రోస్, భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్ అధికారి గౌతం పోట్రూ భద్రాచలంలోని మణుగూరు డిగ్రీ కళాశాలని సందర్శించారు. బుధవారం రాష్ట్రపతి పర్యటన ముగియగానే భద్రాచలంలోని గురుకులం డిగ్రీ కళాశాలను తెలంగాణ రాష్ట్ర గురుకులం ప్రిన్సిపాల్ సెక్రెటరీ రోనాల్డ్ రోస్, ఐటిడిఏ పీవోతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా గురుకులం ప్రిన్సిపాల్ సెక్రెటరీ మాట్లాడుతూ.. ఈ కళాశాలలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించడానికి కృషి చేస్తున్నామని, విద్యార్థులకు నోటుబుక్స్ సప్లై చేయాలని అలాగే కంప్యూటర్ ల్యాబ్, విద్యార్థులకు సంబంధించిన ప్రతి వస్తువు అందజేస్తామని, కానీ విద్యార్థులు ప్రత్యేక దృష్టి సారించి ఒత్తిడిని తట్టుకొని పరీక్షలు బాగా రాసి ఉత్తీర్ణత సాధించాలని ఆయన తెలుపుతూ విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేసి తప్పనిసరిగా విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించి వారు పరీక్షలకు సిద్ధంగా ఉండేలా సంబంధిత లెక్చరర్లు కృషి చేయాలని అన్నారు. అనంతరం కళాశాలలోని కంప్యూటర్ రూమ్, ల్యాబ్ పరిశీలించి పిల్లలందరూ తప్పనిసరిగా కంప్యూటర్ ద్వారా వారికి సంబంధించిన సబ్జెక్టులను అవగాహన చేసుకోవాలని అందుకు సంబంధిత లెక్చరర్లు వారికి ప్రతిరోజు సూచించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుకులం సెల్ ఆర్‌సీఓ డేవిడ్‌రాజ్, కళాశాల ప్రిన్సిపాల్ అరుణకుమారి, లెక్చరర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టోరీ టెల్లింగ్, స్పెల్ విజార్డ్ పోటీలు

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, డిసెంబర్ 28 - ప్రభాతవార్త:*

ఇంగ్లీస్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేసన్ (ఎల్టా), తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్, భారతి ఫౌండేషన్‌తో కలిసి పాఠశాల, మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో స్పెల్ విజార్డ్, స్టోరీ టెల్లింగ్ పోటీలను నిర్వహిస్తున్నట్లు డీఈవో తెలిపారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. జిల్లా కన్వీనర్‌గా దస్తగిరి, కో కన్వీనర్లుగా ప్రభాకర్, జహంగీర్ షరీఫ్‌లు ఉంటారన్నారు. ఈ పోటీలకు మండల స్థాయిలో ఎంఈవోలు, జిల్లా స్థాయిలో డీఈవోలు వ్యవహరిస్తారని, పాఠశాల స్థాయిలో డిసెంబర్ 29న, మండల స్థాయిలో జనవరి 7న, జిల్లా స్థాయిలో జనవరి 22న, రాష్ట్రస్థాయిలో ఫిబ్రవరి 13న పోటీలు జరుగుతాయన్నారు. ప్రభుత్వ, జిల్లా పరిషత్, ఎయిడెడ్, కేజీబీవీలు, ఆదర్శ పాఠశాలల్లో చదివే 8, 9 తరగతుల విద్యార్థులకు పోటీలు ఉంటాయని చెప్పారు. ఇంగ్లీష్ ఉపాధ్యాయులు వీటిని విజయవంత ంచేయాలని కోరారు.



# నేడు నిజరూప అవతారం

### -పరుశురామవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన భద్రాద్రి రాముడు

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో బుధవారం శ్రీస్వామి వారు వైకుంఠ ఏకాదశిఅధ్యయనోత్సవాలను పురస్కరించుకుని దశవతారాలలో భాగంగా ఆరవ అవతారమైన పరుశురామవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. దేవస్థానం అర్చకులు,అధికారులు ఉదయాన్నే మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ పరుశురామవతారంలో ఉన్న శ్రీసీతారామచంద్రస్వామి వారి ఉత్సవ మూర్తులను ఊరేగింపుగా కళ్యాణం జరిగే మిథిలాస్టేడియంకు తీసుకుని వచ్చారు. పరుశురామవతారంలో ఉన్న భద్రాద్రి రాముడిని భక్తజనులు అధిక సంఖ్యలో పాల్గొని కన్నులారా వీక్షించారు. మహారాజభోగం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సాయంత్రం తిరువీధి సేవ జరిగింది. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా మధ్యాహ్నం హరికథ కాలక్షేపాన్ని నిర్వహించారు. గురువారం స్వామి వారు నిజరూప (శ్రీరామ)వతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

**-నిజరూప (శ్రీరామ) అవతారం విశిష్టత**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారు వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో భాగంగా ఏడవ రోజు గురువారం నిజరూప (శ్రీరామ) అవతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. లోకకంటకులైన రావణ, కుంభకర్ణాది రాక్షసులను సంహరించడానికై దశరథుని కుమారునిగా శ్రీమన్నారాయణుడు ధరించిన అవతారం శ్రీరామావతారం. వ్యక్తిగత సౌఖ్యలకన్నా



ధర్మాచరణమే ఉత్తమమైనదని అదే శాశ్వతమైనదని నిరూపించి పరిపూర్ణమైన మానవుడు ఎలా ఉండాలో ఆచరించి చూపించిన ఆదర్శపురుషుడు, మర్యాదా పురుషోత్తముడు, ధర్మస్వరూపుడు శ్రీరామచంద్రుడు. సూర్య గ్రహబాధలున్నవారు రామావతారాన్ని దర్శించడం వలన ఆ బాధల నుండి విముక్తిని పొందుతారని వేదపండితుల ఉవాఛ.

# శాంతి అహింస ప్రజాస్వామ్యం కాంగ్రెస్ పునాదులు

### పేదలు అభివృద్ధి చెందటమే కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతం
### పార్టీ కార్యాలయంలో పతాకావిష్కరణ చేసిన మల్లు భట్టి విక్రమర్క

*మధిర,డిసెంబర్ 28, ప్రభాతవార్త :*

శాంతి అహింస ఆయుధంగా దేశ స్వాతంత్ర్యాన్ని కోసం పోరాటం చేసిన కాంగ్రెష్ పార్టీ పేద వర్గాల సంక్షేమం ప్రజాస్వామ్య పాలనే పునాదులుగా నిలిచిందని సీఎల్పీ నేత మదిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆయన మధిర నియోజకవర్గ కేంద్రంలోని పార్టీ కార్యాలయం కేశవ్ భవన్‌లో నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో పార్టీ పతాకావిష్కరణ చేసి సంబురాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... 1885లో ఆవిర్భవించిన కాంగ్రెస్ పార్టీ శాంతి అహింస సిద్దంతాలతో ఆనాడు దేశంలో బ్రిటిష్



వారి దాస్యసుంకాలను ఎదుర్కొని అనేక మంది బలిదానాలు త్యాగలతో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత దేశంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం దేశాభివృద్ధి కోసం ప్రజాస్వామ్య విలువలను ప్రతిబింబించే విధంగా పాలన విధానాలను నిర్దేశించే రాజ్యాంగాన్ని విద్యావేత్త మేధావి అయిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చే రచింపజేసి దేశ భవితవ్యానికి మార్గదర్శకంగా నిలిచిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. పేదలు అభివృద్ధి చెందటమే కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతంగా తెలిపారు. రానున్న కాలంలో దేశ భవితవ్యానికి అభివృద్ధికి ప్రజల సంక్షేమానికి ప్రజాస్వామ్య పాలనకు కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ప్రభుత్వం ద్వారానే సాధ్యమని ప్రజలు బలంగా విశ్వసిస్తున్నారని భట్టి విక్రమర్క పేర్కొన్నారు. పార్టీ బాధ్యులు సూరంశెట్టి కిషోర్, మిర్యాల రమణ, చావా వేణు, కర్నాటి రామారావు, దారా బాలరాజు, విజయ్‌కుమార్, కొనదని కుమార్, మునుగోడు వెంకటేశ్వర్లు, ఉమాటి నవీన్‌రెడ్డి, అద్దంకి రవిలతో పాటు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమీకృత కలెక్టరేట్ పనులు త్వరితగతిన పూర్తి కావాలి

### పనుల పరిశీలనలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్
### త్వరలోనే సీఎం కేసీఆర్ ప్రారంభిస్తారని మంత్రి వెల్లడి

*ఖమ్మం కార్పొరేషన్, డిసెంబర్ 28, ప్రభాతవార్త :*

పరిపాలనా సౌలభ్యం కోసం రఘునాథపాలెం మండలం వీ వెంకటాయపాలెం వద్ద నిర్మాణంలో ఉన్న సమీకృత కలెక్టరేట్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అధికారులను బుధవారం ఆదేశించారు. నూతన కలెక్టరేట్ నిర్మాణ పనులను మంత్రి పర్యవేక్షించారు. కలెక్టరేట్ సముదాయంలో కలియతిరిగి జరుగుతున్న పనులను ప్రత్యక్షంగా మంత్రి అజయ్ పరిశీలించారు. ప్లాన్ ప్రకారం పనులు కొనసాగుతున్నాయా...? లేదా...? అని జిల్లా



కలెక్టర్‌ను ఇతర అదకిఆరులను అడిగి మంత్రి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాలోనూ నూతన కలెక్టరేట్ భవనాలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్మాణం చేపడుతున్నట్లు మంత్రి పువ్వావడ అజయ్‌కుమార్ చెప్పారు. ఇందులో భాగంగా ఖమ్మంలో రూ. 44కోట్ల వ్యయంతో 1.69లక్షల చదరపు అడుగులు విస్తీర్ణంలో పనులు జరుగుతున్నాయన్నారు. ఇప్పటికే పనులు చాలా ఆలస్యమైనందున మిగిలిన పనులను యుద్ధ ప్రాతిపధికన చేపట్టాలని సూచించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా నూతన కలెక్టరేట్ భవనాన్ని ప్రారంభించుకోనున్నామన్నారు. అందుకని ఏ ఒక్క పని కూడా పెండింగ్ ఉండడానికి వీల్లేదని మంత్రి అజయ్ స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పని చేయాలి

## -ఘనంగా 138వ ఆవిర్భావ దినోత్సవం

**నర్సంపేట, డిసెంబర్ 28, ప్రభాతవార్త**
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని టిపిసిసి సభ్యులు పెండం రామానంద్ అన్నారు.కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎదుట కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించిన నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్ అనంతరం టిపిసిసి సభ్యులు పెండం రామానంద్ మాట్లాడుతూ 1947 ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు ,అప్పుడు మొదటి ప్రధాని పండిట్ జవహార్‌లాల్ నెహ్రూ కేవలం బూడిద నుండి అభివృద్ధి చేయాల్సిన దేశంగా మన భారతదేశం వున్నప్పటికీ ప్రతి సందర్భంలోనూ నెహ్రూ దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారాలను కనుగొన్నరని,భారీ డ్యామ్‌లు, వంతెనలు, ఓడరేవులు అభివృద్ధి చెందిన నగరాలు, స్మార్ట్ నగరాలు, రైల్వేలను విస్తరించడం మొదలైన వాటిని నిర్మించడానికి కృషి చేశారని,భారతదేశపు ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ దాదాపు 600 చిన్న మరియు పెద్ద రాచరిక రాజ్యాలను ఏకీకృతం చేస్తూ ఐఐటీ, ఐఐఎమ్ఎస్, ఎఐఎమ్ఎస్, సిఎస్ఐఎస్, సిఎస్ఐఆర్, డిఆర్‌డిఓ, ఐఎస్ఆర్ఓ, ఎన్‌డిఎ, ఎఎఐ, ఐఎమ్ఎ, ఐఓసి, కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ పాఠశాలలఉ, యుజిసి, ఇండియాన్ మెడికల్ కౌన్సిల్, హెచ్ఈఓ, ఓఎస్‌జిసి అన్నీ భారత జాతీయ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన సహకారాలు తదుపరి ప్రభుత్వాలు నాయకత్వం వహిస్తున్నారని ,భారత ఉక్కు మహిళా గాంధీ నేతృత్వంలోని ప్రభుత్వం బంగ్లాదేశ్‌ను పాకిస్తాన్ నుండి విముక్తి చేసిందని, శక్తివంతమైన అమెరికా కూడా మద్దతు ఇచ్చిన పాకిస్తాన్‌ను ఓడించడం ద్వారా రాజీవ్ గాంధీ భారత దేశ కథను మార్చాలని దేశాన్ని ఆధునీకరణ దిశగా నడిపించడంలో అతను టెలికాం విప్లవం మరియు కంప్యూటరీకరణకు నాంది పలకాడం జరిగినదని ఓటు వేసే వయస్సును 21 నుండి 18కి తగ్గించడం సామాన్యులకు సాధికారత కల్పించిన గేమ్ ఛేంజర్ పంచాయతీ రాజ్ భారత దేశం అంతటా



ఉన్నత విద్యావ్యవస్థను నిర్వహించడం జరిగింది.దేశ రాష్ట్రంలో 60 ఏళ్లలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి మీకు కనిపించడం లేదా అని రానున్న రోజులలో మాజీ ఎఐసిసి అధ్యక్షులు పార్లమెంట్ సభ్యులు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ నేతృత్వంలో దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖయం అని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ తక్కళ్లపెల్లి రవిందర్‌రావు, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మాజీ ఎంపిపి చింతల సాంబరెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, కౌన్సిలర్లు ఎలకంటి విజయ్ కుమార్, ములకల వినోద సాంబయ్య, ఓర్సు అంజలి, బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆడెపు రమాదువి, నూనె పద్మ, ములకల మనీష్, మాదాసి రవి, పంబీ వంశీకృష్ణ, పిన్నింటి కిరణ్ కుమార్ రెడ్డి, కత్తి కిరణ్, వల్లే మహేందర్ రెడ్డి, వేల్పుల కృష్ణ, మహమ్మద్ బాబా తదితరులు పాల్గొన్నారు.

### నెక్కొండలో...

కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నెక్కొండ మండల కేంద్రంలో ఇందిరాగాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ జెండాను సోంటిరెడ్డి రంజిత్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1885 డిసెంబర్ 28న అఖిల భారత కాంగ్రెస్ పార్టీని మాజీ బ్రిటీష్ అధికారి ఏవో మ్యూమ్ స్థాపించారు. భారతదేశ స్వాతంత్ర్యం కోసం ఈ పార్టీలో ఎందరో మహానుభావులు శ్రమించారు. వారిలో మహాత్మాగాంధీ బిఆర్. అంబేద్కర్ అనేక మంది ఇందులో సభ్యులుగా ఉండి దేశానికి ఎంతో సేవ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గై లక్ష్మణ్, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మండల ప్రధాన కార్యదర్శి దూదిమెట్ల మల్లిక్‌యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లి సుబ్బారెడ్డి, కొమ్మారెడ్డి, సుధాకర్‌రెడ్డి, ఈదునూరి సాయికృష్ణ, కుసుమ చెన్నకేశవులు యూత్ కాంగ్రెస్ మండల అధ్యఓఉలు రావుల మహిపాల్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సింగం ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సింగం ప్రశాంత్, వార్డు సభ్యులు పొలిశెట్టి బాను ప్రకాష్, ఈదునూరి దిలీప్, రెడ్లవాడ ఎంపిటిసి రవి, మోటం కిట్టు, వెంకన్న, రావుల తిరుపతిరెడ్డి, పాల్గొన్నారు.

### దుగ్గొండిలో...

గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని భలోపేతం చేసేవిధంగా ప్రతి కార్యకర్త నిరంతరం పాటుపడాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రల్ల బాబు అన్నారు. మండల కేంద్రంలో బుదవారం కాంగ్రెస్ పార్టీ 135వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాను ఎగురవేసి కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు చేరుతున్నామన్నారు. రాహుల్ గాంధీ పాదయాత్రలో దేశాబివృద్ధికి,దేశ ప్రజలకు సుపరిపాలన అందించుటకు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కృషి ఫలించబోతుందన్నారు. 8 సంవత్సరాలుగా దేశాన్ని, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెడుతుందన్నారు. లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసి ప్రజలపై మోయలేని భారాన్ని మోపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు హింగోలి రాజేశ్వర్ రావు, పెండ్యాల మమత రాజు, నాయ కులు, రామారావు, మాదాసి సాంబయ్య, కొమ్మ లక్ష్మయ్య, ప్రవీణ్, ఆవుల నర్సింహారెడ్డి, ఒలిగె నర్సింగరావు, రవి, సమ్మయ్య, వీరస్వామి, కొలిపాక బుచ్చయ్య, అంద్రు రత్నాకర్‌రెడ్డి, రాస చేరాలు, పొగాకు వెంకన్న, ఎర్రల్ల కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మడేలయ గుడి స్థలాన్ని పరిరక్షించాలి



**నర్సంపేట, డిసెంబర్ 28, ప్రభాతవార్త**
పట్టణంలోని ద్వారకపేట శివారు ఆరవ వార్డులో గల రజక సంఘానికి చెందిన మడేలయ గుడి దేవుడి స్థలాన్ని రక్షించాలని రజక సంఘం ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద నిరసన తెలిపి అనంతరం సంబంధిత అధికారులకు వినతిపత్రం ఇచ్చారు. ఆరో వార్డులో సర్వే నెంబర్ 234/1లో 25 గుంటల భూమిని గతంలో మడేలయ దేవుడి గుడికి, దోబీగార్డును కేటాయించారు. ఇప్పుడు కొంత మంది అట్టి భూమిని స్మశాన వాటికగా మార్చేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇదే వార్డులో 2.5ఎకరాల భూమిలో స్మశాన వాటికకు నిధులు కేటాయించినప్పటికి అట్టి భూమిలో కాకుండా కొంత మంది వ్యక్తులు మడేలయ గుడి ఉన్నప్పటికి భూమిని ఆక్రమించుకోవాలని ప్రయత్నం చేస్తున్నారన్నారు. గ్రామంలో 50 రజక కుటుంబాలు నివాసం ఉంటున్నాయని మా దేవుడి గుడితో పాటు దోబీ గార్డు స్థతం తమకు చెందేలా చూడాలని కోరారు. సంబందిత అధికారులు విచారణ చేసి తమ భూమిని తమకు అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు లక్ష్మీనారాయణ, సాంబరాజు మల్లేషంతో పాటు ద్వారకపేట రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మానవ మనుగడ కోసం మొక్కలను పెంచాలి



**దుగ్గొండి, డిసెంబర్ 28, ప్రభాతవార్త**
మానవ మనుగడ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి రక్షించుకోవాలని ఎంపిడివో కృష్ణప్రసాద్ అన్నారు. మండలంలోని వెంకటాపురం గ్రామంలో బుదవారం డంపింగ్‌యార్డు, పల్లె ప్రకృతి వనం, నర్సరీ బ్యాగులను బుదవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో తడిచెత్తా, పొడిచెత్తా ఎక్కడ పడితే అక్కడ వేయకుండా ప్రతి ఇంటికి ట్రాక్టర్ వస్తుంది. అందులో వేయాలన్నారు. పల్లె ప్రకృతి వనాలు గ్రామాలకు ఆయువు పట్టులాంటిదన్నారు. పల్లె ప్రకృతి వనాలు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందిస్తుందన్నారు. వన నర్సరీ మొక్కలను చావకుండా చూసుకోవాలన్నారు. అనంతరం ఎన్ని రకాల మొక్కలను బ్యాగులో పెంచుతున్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హింగోలి రాజేశ్వర్‌రావు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌లు ఉన్నారు.

నర్సంపేట వార్త

# స్వామినాథన్ కమీషన్ సిఫార్సులు అమలు చేయాలి



**నర్సంపేట, డిసెంబర్ 28, ప్రభాతవార్త**
కనీస మద్దతు ధరల గ్యారంటీ చట్టం చేసి, వ్యవసాయ రంగంలో స్వామినాథన్ కమీషన్ సిఫారసు ను అమలు చేయాలని ఏఐపికేఎస్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రన్న అన్నారు. ఏఐటికేఎస్ ఆధ్వర్యంలో నర్సంపేట ఆర్డీవో ఆఫీసు ముందు ధర్నా డీఏవో నాగరాజుకి ప్రతినిధి బృందంగా వినతిపత్రం అందించారు. అఖిల భారత ప్రగతి శీల రైతు సంఘం (ఏఐపీకేఎస్) ఆధ్వర్యంలో రైతులు పండించిన పంటలన్నింటికి గిట్టుబాటు ధరలను కల్పించాలని, వ్యవసాయ రంగంలో స్వామినాథన్ కమీషన్ సిఫార్సులను అమలు చేయాలని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం తెలంగాణ ఉపాధ్యక్షులు అన్నారు. బుదవారం నర్సంపేటలో స్థానిక ఆర్డీవో కార్యాలయం ముందు ఏఐపీకేఎస్ ఆధ్వర్యంలో రైతుంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆర్డీవో ఆఫీసు ముందు ధర్నా నిర్వహించి డీఏవో నాగరాజుకి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ప్రతినిధి బృందం అందించారు. ఈ సందర్భంగా అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రన్న మాట్లాడుతూ 2014 పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎన్డీఏ ప్రభుత్వం రైతులకు వ్యవసాయ రంగంలో స్వామినాథన్ కమీషన్ సిఫారసులను అమలు చేస్తామని చెప్పి ఇచ్చిన హామ ఈని అమలు చేయకుండా దేశ రైతాంగాన్ని మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ రైతు సంఘం (ఎంఐపికేఎస్) వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్ర సూరి అధ్యక్షులు మాడ అశోక్, జిల్లా నాయకులు అడ్డూరి రాజు, కత్తుల కొమురయ్య, కొడెం సారంగం, ధార లింగన్న, కందిక రమేష్, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు అల్వాల నరేష్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబాన్నిపరామర్శిస్తున్న చైర్మన్



**నెక్కొండ, డిసెంబర్ 28, ప్రభాతవార్త**
నెక్కొండ పట్టణ వాస్తవ్యులైన గౌతమినగర్ కాలనీకి చెందిన దొమ్మటి సతీష్ నానమ్మ దొమ్మటి ఐలమ్మ దశదిన కార్యక్రమానికి నెక్కొండ సొసైటి చైర్మన్ మారం రాము హాజరై మృతిపట్ల సంతాపం తెలిపి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో వనం యాకాంతం, కొయ్యడి శ్రీనివాస్, మండల మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ అమీర్, టౌన్ యూత్ అధ్యక్షులు బొడ్డుపెల్లి రాజు, ఈదునూరి రమేష్, మార్క వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిలో పార్టీలో భారీగా చేరికలు



**నెక్కొండ, డిసెంబర్ 28, ప్రభాతవార్త**
మండలంలోని సీతారాంపురం గ్రామంలో 60మంది మాజీ ఎమ్మెల్యే , బిజెపి రాష్ట్ర నాయకులు రేవూరి ప్రకాష్‌రెడ్డి సమక్షంలో మాజీ మండల పరిషత్ అధ్యక్షులు గటిక అజయ్‌కుమార్ నాయకత్వంలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సింగారపు సురేష్ అధ్యక్షతన చేరారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి సీనియర్ నాయకులు అంబాల రాంగోపాల్, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు అనుముల ధర్మారెడ్డి, బిజెవైఎం మండల అధ్యక్షులు కక్కెర్ల అనిల్‌గౌడ్, సీనియర్ నాయకులు దయ్యాల వెంకన్న, కాసు మల్లికార్జున్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మంగపేట మండలంలో కాంగ్రేస్ పార్టీ ఆవిర్బావ ధినోత్సవం

## గ్రామాల్లో పార్టీ జెండావిష్కరణ

*మంగపేట డిశంబర్28, ప్రభాతవార్త*

మంగపేట మండలంలో కాంగ్రేస్ పార్టీ 138వ ఆవిర్బావ ధినోత్సవ వేడుకలను మంగపేట మండల కేంద్రంలో వైఎస్ఆర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు మైలా జయరాంరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ జెండా ఎగుర వేసి కేక్ కట్ చేశారు. ఈసందర్బంగా జయరాంరెడ్డి మాట్లాడుతూ 138సంవత్స రాలు చరిత్ర కలిగిన పార్టీ, ఎన్నో త్యాగాలు చేసిన ప్రాణాలు అర్పించిన పార్టీ కాంగ్రేస్ పార్టీ అని ఆయన అన్నారు. నేడు భారతదేశంలో కార్పోరేట్ పాలన నడుస్తుందని దేశ సంపదను కొందరికి దోచి పెడుతున్నారని ఆయన విమర్శించారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని అందరి పాలనను ప్రజలు గమనిస్తున్నారని జయరా ంరెడ్డి విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణాను ఇచ్చిన కాంగ్రేస్ పార్టీని రాష్టంలో అధికారంలోకి తేవాలని దేశంలో రాహుల్గాంధీని ప్రధాని చేయాలని దీనికి ప్రతీ ఒక్క కార్యకర్త పార్టీ కోసం కష్టపడి పని చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. అదే విధంగా మండలంలోని అన్ని గ్రామాల్లో పార్టీ అధ్యక్షులు పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో మంగపేట అధ్యక్షులు ఎస్కె హుస్సెన్, ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు పూజారి సురేందర్, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దీకొండ కాంతారావు, బీసీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది నర్సి ంహారావు, మండల ఉపాధ్యక్షులు తూడి భగవాన్రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు అయ్యోరి యానయ్య, మైప లాలయ్య, కాటబోయిన నర్సి ంహారావు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పల్లికొండ యాదగిరి, బీసీసెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, చాదా మల్లయ్య, యూత్ కా ంగ్రేస్ మండల అధ్యక్షులు మురుకుట్ల నరేందర్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు హిదయతుల్లా, మండల సోషల్ మీడియా ఇంచార్జి కర్రి నాగేంద్రబాబు,



# విద్యార్థుల అభివృద్ధికి ఉపాధ్యాయుల బోధనే కీలకం

*రఘునాథపల్లి, డిసెంబరు28 ప్రభాతవార్త :*

విద్యార్థుల సర్వతోముకాభివృద్ధి చెందాలంటే ఉపాధ్యాయుల బోధనే కీలకమని జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము అన్నారు. తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలకేంద్రంలోని హైస్కూల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మండల నోడల్ ఆఫీసర్ రఘునందన్రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా డీఈవో రాము హాజరై జ్యోతిప్రజ్వలన చేసి అనంతరం ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయులు వారి స్థాయిని మరిచి విద్యార్థుల స్థాయికి వెళ్లి వారిని ఆటపాటలతో కృత్యధార బోధనలతో పాఠ్యాంశాలు బోధించినట్లయితే విన్న అంశాల కంటే చూసిన విషయాలను విద్యార్థులు చాలా రోజులు గుర్తుంచ ుకుంటారని తెలిపారు. అంతేగాకుండా పరీక్ష సమయంలో వాటిని ఊహించుకుంటూ సరళమైన విషయాన్ని రాయగల సామర్థ్యం విద్యార్థుల్లో అలవడుతుందని ఉపాధ్యాయులను ఉద్దేశించి డీఈవో రాము సూచించారు. అనంతరం మండలంలోని 40ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు తయారుచేసిన 140ఎగ్జిబిట్లను ఐదు తరగతి గదుల్లో ఏర్పాటు చేయగా స్వయంగా వెళ్లి తిలకిస్తూ వాటి ప్రయోజనాలను ప్రతీ ఉపాధ్యాయుడిని అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తంచేశారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ పర్యవేక్షణ అధికారి ఏయంవో శ్రీనివాస్, సెక్టోరియల్ ఆఫీసర్ రామలి ంగరాజు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మంజుల,శ్రీనివాస్, భగవాన్రెడ్డి, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.



# మండల కాంగ్రెస్పార్టీ నాయకుడి తల్లి మృతిపట్ల దొమ్మాటి పరామర్శ

*రఘునాథపల్లి, డిసెంబరు28 ప్రభాతవార్త :*

మండలకేంద్రానికిచెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మినుముల లక్ష్మి అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్య మండలకేంద్రానికి చేరుకుని మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ఆయన ప్రగాఢ సంతాపాన్ని తెలియచేశారు. ఆయనతోపాటు పరామర్శించిన వారిలో మాజీ జడ్పీటీసీ లింగాల జగదీష్చందర్రెడ్డి, రాష్ట్రనాయకులు బొజ్జసమ్మయ్య యాదవ్, జిల్లా కార్యదర్శి రాపోలు రామ్మూర్తి, జిల్లా నాయకులు గాదె మహేందర్రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోళ్లరవి గౌడ్, ఎంపీటీసీ పేర్నె ఉషారవికురుమ, మండలమైనార్టీ సెల్ అధ్యక్షుడు మహ్మద్ ఇబ్రహీం పాషా, సోషల్ మీడియా నియోజకవర్గ ఇన్చార్జి రాపోలు పృధ్వి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మినుముల వెంకటరెడినడ, మాజీ సర్పంచ్ చీమలపాటి మల్లాజి, గ్రామపార్టీ అధ్యక్షులు కడారి రవి, వంగ మహేష్, అయిల మల్లేశ్, బడిత వీరస్వామి, షాద కుమార్, షాగ శంకర్, తోటకూర రమేష్, కావటి భాస్కర్, కొలిపాక మల్లేశ్, బాల్నె అశోక్ పాల్గొన్నారు.



# విద్యార్థుల ఆధార్ అప్డేట్కోసం నమోదుకేంద్రం ప్రారంభం

*జనగామ టౌన్, డిసెంబరు28 ప్రభాతవార్త :*

జనగామ జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశానుసారం జనగామ జిల్లాలోని ప్రతీ మండలంలో ప్రతీ పాఠశాలలో విద్యార్థులకు ఆధార్ అప్డేట్ చేయడం కోసం ఆధార్ నమోదు కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందని ఎస్వోలు రాజు, రమేష్ తెలిపారు. మొదటగా జనగామ ప్రభుత్వ హైస్కూల్లో బుధవారం ఆధార్ నమోదు కేంద్రంను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోప్రభుత్వ స్కూల్ ఇన్చార్జి హెచ్ఎం సుక్కయ్య, జీసీఎం రాజు, జనగామ జిల్లా ఆధార్ కోఆర్డినేటర్ తేజావత్ మోహన్, ఆధార్ ఆపరేటర్ జ్యోతి, యాకన్న, సంపత్, సందీప్, ప్రధానో పాధ్యా యులు తదితరులు పాల్గొన్నారు.



# మృతుడి కుటుంబానికి 20వేలు ఆర్థికసాయం

*స్టేషన్ఘన్పూర్, డిసెంబరు28 ప్రభాతవార్త :*

డివిజన్కేంద్రంలోని ఆవర వార్డుకు చెందిన చింతపండు రాజు అనారోగ్యకారణాలతో ఇటీవల మృతిచెందాడు. మృతుడి కుటుంబం నిరుపేద కుటుంబం కావడంతో తిరుమలనాథ స్వామి కాలనీయూత్ కమిటీ అధ్యక్షులు రేండ్ల సమ్మయ్య, వార్డుసభ్యుడు కొలిపాక వేణు, గౌరవ అధ్యక్షులు పెసరు శ్రీనివాస్, నీల పరుశరాములు, పొన్నం నాగరాజు, యూత్సభ్యులు కలిసి మృతుడు కుటుంబానికి రూ.20వేలు ఆర్థికసాయం అందించారు. కార్యక్ర మంలో కాలనీ అధ్యక్షుడు రేండ్ల సమ్మయ్య, వార్డుసభ్యులు కొలిపాక వేణు, సభ్యులు నీల పరుశరాములు, పెసరు శ్రీను, నాగరాజు, పాల్గొన్నారు.






# మంత్రులకు స్వాగతం పలికిన జడ్పీ చైర్మన్

*ములుగు, డిసెంబర్ 28, ప్రభాతవార్త :*

రాష్టపతి ద్రౌపది ముర్మ రామప్ప దేవాలయం సందర్శన కోసం వచ్చిన నేపథ్యంలో మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, శ్రీనివాస్ గౌడ్, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి లకు ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ పుష్పగుచ్ఛం ఇచ్చి సా ్వగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రులు రామప్పలో ఏర్పాట్లను పరిశీలించారు. జడ్పీ చైర్మన్ వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, ఎంపీపీలు, జడ్పీటీసీలు, పాలంపేట సర్పంచ్ డోలి రజిత శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ బాషబోయిన పోశాలు, జాగృతి జిల్లా నాయకులు అంతటి రాము, గై అశోక్, వెంకటాపూర్ పీఏసీఎస్ చైర్మన్, స్థానిక టిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.



# రాష్టపతి పర్యటనకు హాజరైన ఎంపీపీలు, జడ్పీటీసీలు

*వెంకటాపూర్, డిసెంబర్ 28, ప్రభాతవార్త :*

భారత రాష్టపతి ద్రౌపది ముర్మ రామప్ప సందర్శనకు వచ్చిన సందర్భంగా ములుగు జిల్లా ఎంపీపీ, జడ్పీటీసీలు హాజరయ్యారు. ములుగు ఎంపీపీ గంద్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్, ములుగు జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి, వరంగల్ జడ్పీ వైస్ చైర్మన్ పెద్ది స్వప్న, వెంకటాపూర్ జడ్పీటీసీ గై రుద్రమ దేవి అశోక్, ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య, వాజేడు వెంకటాపురం ఎంపీపీ పాయం రమణ, జడ్పీ కో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ, ఏటూరునాగారం ఎంపీపీ అంతటి విజయ, తాడ్వాయి ఎంపీపీ గొంది శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.



# చిన్నపిల్లలకు ఉచిత వైద్యశిబిరం

*స్టేషన్ఘన్పూర్, డిసెంబరు28 ప్రభాతవార్త :*

డివిజన్కేంద్రంలోని బస్టాండ్ వెనుకాల గల సంతోషి క్లినిక్ డయాగ్నస్టిక్స్లో గురువారం చిన్నపిల్లలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు డాక్టర్ కొలిపాక శివకుమార్ బుధవారం తెలిపారు. ఈ వైద్యశిబిరంలో డాక్టర్ వాసరి నవీన్చే చిన్నపిల్లలకు సంబంధించిన జ్వరం, నంజు, దగ్గు, అస్తమా, జలుబు, ఫిట్స్ మొదలగు వ్యాధులపై ఉచిత పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని శివకుమార్ కోరారు.




# రాష్ట్రపతి దౌపతిముర్మును కలిసిన బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

భద్రాచలం రాముల వారి సన్నిధిలో దేశ ప్రథమ పౌరురాలు రాష్ట్రపతి దౌపతిముర్మును బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్‌రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముర్ముని కలవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని తన పట్టుదలతో ప్రజల పట్ల ప్రేమ మమకారంతో నమ్మకంతో ఒక సాధారణ ఆదివాసి మహిళ స్థాయి దేశ అత్యున్నత స్థాయికి ఎదిగిన ముర్ముని కలవడం స్ఫూర్తినిచ్చిందన్నారు. కృషి అంటే మనుషులు ఋషులు అవుతారు అని అనడానికి ముర్ము నిదర్శనమన్నారు. ముర్ముని కలిస్తే ఒక రాష్ట్రపతిని కలిసినట్లుగా అనిపించలేదు. అమ్మను కలిసిని అను భూతి కలిగిందని ఏ హంగు ఆర్భాటాలు లేకుండా ఎంతో సాధారణంగా ఒక్కొక్కరిని పలకరించిన తీరు అమ్మను తలపించిందన్నారు. ఆణి



ముత్యాలను వెళిక్కితీయడంలో బిజెపికి సాటి ఏ పార్టీ లేదన్నారు.

# వీధి వ్యాపారులకు త్వరగా రుణాలు అందజేయాలి

**-సీడీఎంఏ డాక్టర్ సత్యనారాయణ**

**-రాష్ట్రవ్యాప్తమున్సిపల్ కమీషనర్లతో వీడియో కాన్ఫరెన్స్**

పోచమ్మమైదాన్, డిసెంబర్ 28, ప్రభాతవార్త

నగరంలోని వీధి వ్యాపారులకు రుణాలను త్వరితగతిన అందజేయుటకు అధికారులు చర్యలు తీసుకోవాలని సీడీఎంఏ డాక్టర్ సత్యనారాయణ సూచించారు. బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కమీషనర్‌లు, అధికారులతో హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మున్సిపాలిటీలకు సంబందించిన టౌన్ ప్లానింగ్ ప్రోగ్రామ్స్ (పది అంశాల)పై సమర్ధవంతంగా నిర్వహించుటకు ఆయన తగు సూచనలు చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో బల్దియా ప్రధాన కార్యాలయం నుంచి కమీషనర్ ప్రావీణ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీడీఎంఏ మాటాడుతూ వీధి వ్యాపారులకు ఆర్థిక తోడ్పాటు అందించేలా రుణాలు అందజేయడం జరుగుతున్న నేపథ్యంలో ఇప్పటికే రూ. 10వేలు రుణం పొంది చెల్లించిన వారికి రూ. 50 వేలు అందించాలని, ఇంకనూ అర్హులైన లబ్ధిదారులను గుర్తించాలన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ 2023లో సూచించిన పారామీటర్స్‌పై ప్రత్యేక దృష్టి సారించి ఉత్తమ ర్యాంకు సాధనకు కృషి చేయాలని, పన్నుల వసూళ్ళకు కేవలం 3 నెలల



సమయం మాత్రమే మిగిలిఉన్నందున వసూళ్లలో వేగం పెరగాలని, హరిత హారం కార్యక్రమానికి ఇప్పటి నుంచే ప్రణాళిక బద్ధంగా సన్నద్ధం కావాలని, వైకుంఠ ధామాలు, బస్తీ దావఖానాల ఏర్పాటుపై చొరవ చూపాలని సీడీఎంఏ అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కమీషనర్ రవీందర్ యాదవ్, ఎస్.ఈ కృష్ణ రావు, సీఎంహెచ్ఓ జ్ఞానేశ్వర్, డిప్యూటీ కమీషనర్లు జోనా, శ్రీనివాస్ రెడ్డి, సెక్రటరీ విజయలక్ష్మీ, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, ఈఈ సంజయ్, ఆర్ఓలు సుదర్శన్ యుసుఫోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ ఫలాలు అర్హులందరికి అందాలి



నల్లబెల్లి, డిసెంబర్ 28, ప్రభాతవార్త

భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ అందించిన సంక్షేమ ఫలాలు, రిజర్వేషన్ ఫలాలు అర్హులందరికి సమానంగా అందించాలని అనగారిన వర్గాల ఐక్యవేదిక వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు పరికి కోర్నెల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ దళితులకు కల్పించిన రిజర్వేషన్ రాజకీయాల్లో కల్పించి దళిత జాతి ఉద్ధరణకు ఎంతో దోహపదపడ్డారని ఆయన గుర్తు చేశారు. ఈ రిజర్వేషన్ ఫలాలను కొంత మంది దళితులే దశాబ్దాల కొద్ది ప్రజా ప్రతినిధులుగా కొనసాగుతూ సామాజిక స్పృహ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ముందుకు కొనసాగించే అవకాశం ఏ పార్టీలు కల్పించలేదన్నారు. రిజర్వేషన్ ద్వారా ఎన్నికైన దళిత ప్రజా ప్రతినిధులు అంబేద్కర్ విగ్రహాలను మనువాదులు ధ్వంసం చేసిన రాజ్యాంగాన్ని కించపరిచినట్లు మాట్లాడిన స్పందించకపోవడం శోచనీయమన్నారు. ఒకటి రెండు సార్లు ప్రజా ప్రతినిధిగా అవకాశం ప్రతి పార్టీ ఒక్క నిర్ణయం తీసుకోవాలని దళిత సమస్యల పట్ల నిత్యం పోరాటం చేసే సామాజిక ఉద్యమకారులకు రాభోయే ఎన్నికల్లో ప్రతి పార్టీ అవకాశాలు కల్పించాలని ఈ విషయం ప్రతి పార్టీ రాష్ట్ర, జాతీయ అధ్యక్షులకు లేఖలు పంపడం జరిగిందన్నారు.

# టీఎస్ గవర్నర్ వీసీలతో సమావేశం

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 28 ప్రభాతవార్త :

విశ్వవిద్యాలయ ఛాన్సలర్ తెలంగాణ గవర్నర్ డాక్టర్ తమిళ్‌సై సౌందర రాజన్ మంగళవారం సాయంత్రం తెలంగాణ రాష్ట్ర విశ్వ విద్యాలయ వైస్ ఛాన్సలర్‌లతో ఆన్‌లైన్‌లో నిర్వహించిన సమావేశం కేయూ వీసీ ఆచార్య టి.రమేష్ ఇతర విశ్వవిద్యాలయ వైస్ ఛాన్స లర్‌తో పాటు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆచార్య రమేష్ మాట్లాడుతూ భారత దేశం జి20 దేశాల అధ్యక్ష స్థానం పొందిన నేపథ్యంలో విశ్వవిద్యాలయ స్థాయి వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, లోగో తయారీ పోటీలు నిర్వహించి నట్లు, టీచింగ్, ఎగ్జామ్స్, ఆల్మనాక్ ప్రకారం జరుతున్నట్లు, పీహెచ్‌డీ క్యాటగిరి 1 పూరినతచేసినట్లు, కేట గిరి ఆ త్వరలో వెల్లడిస్తామని, ఏప్రిల్ లేదా మే నెలలో స్నాతకోత్సవం నిర్వహిస్తామని, జాతీయ సేవా పథకానికి జాతీయ స్థాయి అవార్డు పొందినట్లు, రాష్ట్ర స్థాయి సేవా అవార్డుకూడా పొందినట్లు సామాజిక బాధ్యతలో భాగంగా ములుగు జిల్లా నీలంతోవ్వు అనే గ్రామాన్ని సందర్శించినట్లు, ఆజా దికి అమృత్ మహోత్సవ్‌లో భాగం గా వివిధ కార్యక్రమాలు నిర్వహి ంచినట్లు జాతీయ విద్యావిధానంలో



భాగంగా రెండురోజుల అంతర్జా తీయ సదస్సు నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర మూడవ మహాసభలు జయప్రదం చేయాలి



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

వ్యవసాయ కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్ర మూడవ మహాసభలు డిసెంబర్ 29న ఖమ్మంలో జరుగు బహిరంగ సభలో షాపు గుమస్తా కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు ఉపాధ్యక్షులు వేల్పుల సారంగపాణి అన్నారు. ఖమ్మంలో జరుగు బహిరంగ సభ సాయంత్రం 4న జరుగు సభకు కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ హాజరుకానున్నారు. ఈ బహిరంగ సభకు జయప్రదం చేయడం కోసం బుధవారం సాయంత్రం 4 గంటలకు షాప్ షాపింగ్ మాల్స్ వర్కర్స్ యూనియన్, సిఐటీయూ, హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో హన్మకొండ చౌరస్తాలోని వివిధ షాపులో పనిచేస్తున్న గుమస్తా కార్మికులను ఈ సభను జయప్రదం చేయాలని కరపత్రాలు పంచుతూ పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సారంగపాణి మాట్లాడుతూ కార్మిక కర్షక సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్న శ్రమటోడ్చి సంపదన సృష్టిస్తున్న కార్మికులకు అందరం అండగా ఉండాలని ఎర్రజెండా చేతపట్టి కదలాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకంఉగా జరుగుతున్న ఈ బహిరంగ సభకు కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు పినరై విజయం హాజరవుతున్నారు. కావున మన్మకొండలోని వివిధ షాపులలో పనిచేస్తున్న గుమస్తా కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని ఖమ్మంలో జరుగు బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు గుండు సత్యం, పిండి అనిల్‌యాదవ్, శివకుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయమే జీవనాధారం

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 28 ప్రభాతవార్త :



భారతదేశంలో అత్యధిక శాతం ప్రజలకు వ్యవసాయమే జీవనాధార రంగంగా కొనసాగుతుందని యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య జి.హనుమంతు అన్నారు. కళాశాల బీఏ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు భారతదేశంలో వ్యవసాయం సవాళ్లు అనే అంశంపై నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న హనుమంతు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన దగ్గర నుంచి దేశంలో మెజార్టీ ప్రజలకు జీవనోపాధి కల్పిస్తూ దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నముకగా నిలబడింది వ్యవసాయరంగమే అని అభిప్రాయపడ్డారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత భారతదేశం ఆహార ధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధిని సాధించినా రైతులు ఆదాయంలో మెరుగుదల సాధించలేకపోయినాం రైతుసగటు రోజువారి ఆదాయం 340రూపాయలుగా ఉంటే సగటు రైతు రుణభారం మాత్రం 74వేల రూపాయలుగా ఉంది కాబట్టి రైతుల ఆత్మహత్యలు కొనసాగుతున్నాయని అభిప్రాయపడ్డారు. దేశంలో ఇప్పటివరకు వచ్చిన భూసంస్కరణలు వ్యవసాయ సంస్కరణలు రైతుల సమస్యలను తీర్చలేకపోయినాయి కాబట్టి రైతు కేంద్రంగా రైతు సంస్కరణలు రావాలనే అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీధర్‌కుమార్‌లోధ్, డాక్టర్ తిరునహరి శేషు, డాక్టర్ చారి మాట్లాడుతూ రైతు సమస్యలపై ఆ సమస్యలకు పరిష్కార మార్గాలు ప్రభుత్వం తీసుకుంటున్న చరనయలపై తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు.

# హెల్త్ ఫార్మసీ ప్రారంభించిన తూర్పు ఎమ్మెల్యే

ప్రభాతవార్త, పోచమ్మమైదాన్
గ్రేటర్ వరంగల్ 22వ డివిజన్ లో విజయ్ నూతనంగా దేశాయి పేట్ రోడ్డుకు ఏర్పాటు చేసిన హెల్త్ ఫార్మసీ యజమానికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఫార్మసీ యజమాని విజయ్ ఎమ్మెల్యే నన్న పునేని నరేందర్‌కు విచ్చేసిన ముఖ్య అతిథులు కార్పోరేటర్లు బస్వరాజు కుమారస్వామి, సురేష్ జోషి, డ్రగ్ ఇన్స్పెక్టర్లు ఎం. అరవింద్, జన్ను కిరణ్ కుమార్, ఎఐటీసీడీ సభ్యులు, వరంగల్ ప్రెసిడెంట్ అంద్రు మృత్యుంజయ రెడ్డి, టీఎస్పీసీ ప్రెసిడెంట్ ఆర్ శ్రీనివాస్‌లకు ఫ్లవర్ బొకేలు ఇచ్చి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేశాయ్‌పేట వర్తక సంఘం శాశ్వత అధ్యక్షులు డాక్టర్ లయన్ ఆడెపు రవీందర్, వ్యాపారస్తులు స్థానిక పెద్దలు, ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల కుటుంబాలకు తక్షణమే 50 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలి

◆ నిరుద్యోగులపై రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపు ◆ దేశంలో ఎక్కడా లేని విధంగా 4మీ లాంగ్ జంప్ ◆ ప్రభుత్వ నిరంకుశ పాలనకు ఇది నిదర్శనం ◆

**బిఎస్పి నియోజకవర్గ ఉపాధ్యక్షులు మోకినపల్లి చక్రపాణి**



వేలేరు ప్రభాతవార్త డిసెంబర్ 28:
పోలీసు నియామకాల్లో ప్రభుత్వం అవలబి oస్తున్న తీరును బీఎస్పీ స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు ముగినపల్లి చక్రపాణి తప్పుబట్టారు. ఉద్యోగం కోసం రాష్ట్రంలోని నిరుద్యోగ యువత పడుతున్న కష్టాలు అంతా ఇంతా కాదని ఏకంగా ప్రాణాలు సైతం ఫణంగా పెట్టి ఈ వెంట్స్ లో ప్రాణాలు కోల్పోయిన లింగమల్ల మహేష్, బానోతుల రాజేందర్, ముడుగుల సతీష్ లకు మండలంలోని వేలేరు అంబేద్కర్ చౌరస్తా వద్ద దీపాలతో నివాళులర్పించారు. అరకుర వసతులతో ఏర్పాటు చేసిన క్రీడా మైదానంల్లో అసువులు బాసిన విద్యార్థి అమరుల కుటుంబాలకు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం 50 లక్షల ఎక్స్గ్రేషియా , కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. రన్నింగ్, షార్ట్‌ఫుట్ లో క్వాలిఫైఅయిన అభ్యర్థులకు మెయిన్స్ రాసే అవకాశం ఇవ్వాలని రాష్ట్ర హోంమంత్రి, ముఖ్యమంత్రి తక్షణమే స్పందించి అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వేలేరు మండలం అధ్యక్షులు మారపాక తరుణ్, వేలేరు గ్రామ అధ్యక్షులు కొయ్యడ జీవన్ కుమార్, మురావత్ సన్తగోష్ నాయక్, కొయ్యడ నవీన్, మోతె రాజు, అక్కల శశి, భాస్కర్, స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల కోసం కేటాయించిన భూమి పరిశీలన

ఐనవోలు,డిసెంబర్28,ప్రభాతవార్త
పేదల ఇండ్ల కోసం కేటాయించిన భూమిని ఏడి ప్రభాకర్‌తో పాటు తహశీల్దార్ రాజేష్ బుధవారం పరిశీలించారు. 2004 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం బిసి,ఎస్సిలకు కేటాయించిన భూమి కబ్జాకు గురైందని ఇటీవల ఐనవోలు వచ్చిన ఆర్డీవో వాసుచంద్రకు స్తానిక సర్పంచ్ జన్ను కుమారస్వామి,వార్డు సభ్యులు చింత అశోక్,మొలుగూరి మహేందర్, శ్రీను,సమ్మయ్య, బి.రమేష్‌లు వినతిపత్రం ద్వారా తెలియజేశారు. అంతేకాకుండా శాలివాహన సంఘం యూత్



అధ్యక్షులు ఆవునూరి నాగరాజు ఆధ్వర్యంతో ఆ సంఘ సభ్యులు తహశీల్దార్‌ను కలిసి కబ్జాకు గురైన భూమిని తమకు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఏడి, తహశీల్దార్ అట్టి భూమిని సందర్శించి పరిశీలించారు. రెండు రోజుల్లో నివేదిక సమర్పిస్తామని తహశీల్దార్ చెప్పినట్లు వార్డు సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో సర్వేయర్ శ్రీకాంత్, వార్డు సభ్యులు చింత అశోక్, మొలుగూరి మహేందర్,సంగెం శ్రీను, కాటబోయిన సమ్మయ్య, బొల్లెపల్లి రమేష్, రాజా రపు రాజుకుమార్, రవీందర్,అమరవాది శివకుమార్, అమరవాది వెంకన్న,నాగరాజు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రం కాదు కల్వకుంట్ల కంపెనీ

**-మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి**

సంగెం, డిసెంబర్ 28, ప్రభాతవార్త
తెలంగాణ పోరులో ఎంతో మంది నిస్వార్థపరులైన ఉద్యమకారులు తమ ప్రాణాలర్పించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించుకుంటే అది ఇపుడు కల్వకుంట్ల కంపెనీగా మారిపోయిందని పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి ఎద్దేవా చేశారు. సంగెం మండల పరిధిలోని కాపుల కనపర్తి ఆశాలపల్లి గవిచర్ల, గ్రామాల్లో తెలంగాణ ఉద్యమనాయకులు, మాజీ ఎమ్మెల్యే బీజేపి రాష్ట్ర నాయకులు మొగులూరి భిక్షపతి బీజేపి మండల అధ్యక్షులు బుట్టి కుమారస్వామితో కలిసి పర్యటించారు. కాట్రపల్లి గ్రామానికి చెందిన బీజేపి మండల పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి జన్నపురెడ్డి మల్లారెడ్డి ఇటీవల గుండెపోటుతో మృతిచెందడంతో మృతుడి కుటుంబాన్ని పరామర్శించి పార్టీ మీకు ఎల్లపుడూ అండగాఉంటుందని వారికి మనోధైర్యం కల్పిస్తూ ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం సంగెం మండల కేంద్రంలోని గౌడ సంఘ



కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన పత్రిక విలేకర్ల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విలేకర్లతో భిక్షపతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక దళితుడి చేతులోకి వస్తాయన్న పగ్గాలు దొరచేతిలోకి పోయాయని తెలంగాణ బండినిపుడు దొర కుటుంబమే నడిపిస్తు తెలంగాణ ఆదాయాన్ని గండికొట్టి బండినింపుకుంటు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి దింపిందని కేసీఆర్ పాలనపై ఆయన దుయ్యబట్టారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా తొలిసారిగా పదవి చేపట్టిన నీవు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్క హామీనైన నెరవేరాయా అని ఘాటుగా విమర్శించారు. దేశంలో నిజాయితీ పాలన అందిస్తున్న స్వచ్ఛమైన ఏకైక ప్రధానమంత్రి నరేంద్రమోడీయే అని తెలంగాణ రాష్ట్రంలో కూడా మోడీ పాలనే కావాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని రాబోయే రోజుల్లో బీజేపీ పాలననే అని అన్నారు. పరకాల నియోజకవర్గంలో ఇతర పార్టీల వారు బీజేపీలో చేరుతుంటే ఎమ్మెల్యే ధర్మారెడ్డి వారిని బెదిరంచి రౌడీషీటర్లుగా కేసులు పెట్టించడం సరికాదు. ముందుగా నియోజకవర్గంలో నీవు ఇచ్చిన హామీలు నెరవేర్చు. కానీ నీ బెదిరింపులకు ఎవరి చేతులు ముడుచుకొని కూర్చోలేదన్నారు. ధర్మన్న ఇక నీ బెర్తు ఖాళీఅవుతుందని రాబోయే నీ ఓటమి ఖాయం దీని ద్వారా నీవు గుణపాఠం నేర్చుకోవాలని, హితవు చెప్పారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా బీజేపి ప్రధాన కార్యదర్శి ఎం. శ్రీనివాస్, మండల బీజేపి కార్యదర్శి కే. వీరయ్య, మండల నాయకులు అధ్యక్షులు బుట్టి కుమారస్వామి, పర్కాల నియోజకవర్గ బీజేపి కన్వీనర్ ముల్కు ప్రసాద్, టి.వెంకటేశ్వర్ రావు, నరేందర్‌రెడ్డి, ఎల్లగౌడ్ ముకుందం కరుణాకర్, కుమారస్వామి, కోటేశ్వర్ రావు, విజయ్ సాయికుమార్, ఎం. రవి తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

## దేశ ప్రథమ పౌరురాలుని కలవడం అదృష్టదాయకం

**బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్ రెడ్డి**



వరంగల్ ప్రభాతవార్త డిసెంబర్ 28:
దేశ ప్రథమ పౌరురాలుని కలవడం అదృష్టదాయకమని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్ రెడ్డి అన్నారు. తెలుగు రాష్ట్రల పర్యటనలో భాగంగా భద్రాచలం రాముల వారి సన్నిధి వద్ద దేశ ప్రథమ పౌరురాలు రాష్ట్ర పతి ద్రౌపతి ముర్మ్ము కలిసిన సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రథమ పౌరురాలు రాష్ట్ర పతి ద్రౌపతిముర్మ్ము కలిసి ఆశీస్సులు తీసుకోవడం జరిగిందని తెలిపారు. తన పట్టుదలతో, ప్రజల పట్ల ప్రేమ మమకారం తో, నమ్మకంతో ఒక సాధారణ ఆధివాసి మహిళ స్దాయి నుండి దేశ అత్యున్నత స్దాయికి ఎదిగిన ముర్మ్ము ఆదర్శ నీయురాలని అన్నారు. కృషి ఉంటే మనుషులు ఋషులు అవుతారు అన్నదానికి ఆ మహనీయురాలు నిదర్శనం అని రాష్ట్ర పతిని కాకుండా అమ్మను కలిసిన అనుభూతి కలిగిందని తెలిపారు. ఏహంగూ ఆర్బాటాలు లేకుండా ఎంతో సాధారణంగా ఒక్కొక్కరిని పలకరించిన తీరు ఇలాంటి ఆణిముత్యాలను వెలికి తీయడంలో బిజెపి కి సాటి ఏ పార్టీ లేదని అన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



భీమదేవరపల్లి ప్రభాతవార్త డిసెంబర్ 28:
భీమదేవరపల్లి కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవము కాంగ్రెస్ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. బుధవారం రోజున మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి 138వ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి అధ్యక్షులు ఊస కోయిల ప్రకాష్ ముఖ్యఅతిథి హజరై జెండా ఆవిష్కరణ చేసి ఆ సందర్బంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర పోరాట సంగ్రామంలో కాంగ్రెస్ పార్టీ బ్రిటిష్ వారితో పోరాడి స్వాతంత్రం తీసుకురావడంలో కిలక పాత్ర కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు. భారతదేశాన్ని బలహిన దేశంగా ఆర్థిక సంస్కరణల తో భారతదేశం ధనిక దేశం రూపొందడానికి కాంగ్రెస్ పార్టీ తోడ్పడిందని ఈ సందర్బంగా గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వొద్దుల సంపత్ పోన్నాల మురళి తాళ్లపల్లి కిరణ్ కొమురయ్య రామచంద్రం గజ్జి వీరయ్య వెంకటరెడ్డి మాట్ల మొగిలి కొమురయ్య ముండయ్య తాళ్లపల్లి ఆనందం గట్లు ప్రభాకర్ యాకుబ్ ధర్మారెడ్డి రవీందర్ రాజు స్వామి మధుకర్ సురేష్ అజయ్ తదితర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కౌకొండలో కాంగ్రేస్ 138వ ఆవిర్భావ వేడుకలు



నడికూడ,ప్రభాతవార్త:
నడికూడ మండలం కౌకొండ గ్రామంలో కాంగ్రేస్ పార్టీ గ్రామ కమిటి అద్యక్షుడు మేకల చిరంజీవి ఆద్వర్యంలో 138 వ కాంగ్రేస్ ఆవిర్భావ వేడుకలు నిర్వహించి జెండా ఎగురవేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త కృషి చేయాలన్నారటఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రజల సమస్యలు పట్టించుకొని గ్రామంలో పేదలను గుర్తించి డబుల్ బెడ్రూమ్‌లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు సీనియర్ నాయకులు భాస్కర్‌రావు,శ్రీనివాస్,ధర్మల సదానందం,దౌల్తాబాజి రాములు,పేరువాల విటల్ రావు,కుసుమ రామక్రిష్ణ,మేకల కుమారస్వామి,దౌల్తాబాజి వినయ్ నాయకులు పాల్గొన్నారు.

# జనగామ వార్త

## ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌పార్టీకి శ్రీరామరక్ష

### -ఎమ్మెల్యే రాజయ్య

*రఘునాథపల్లి, డిసెంబరు28 ప్రభాతవార్త :*

సీఎం కేసీఆర్ ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌పార్టీకి శ్రీరామరక్ష అని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని బీఆర్ఎస్‌పార్టీ మండల పార్టీ



కార్యాలయంలో మండల అధ్యక్షులు వారాల రమేష్ యాదవ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండలస్థాయి క్లస్టర్ ఇన్‌చార్జిల సమావేశానికి ఎమ్మెల్యే రాజయ్య ముఖ్యఅతిథిగా హాజరై సందేశంతో కూడిన కరపత్రాల పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ శ్రేణులు అందరు కూడా రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రతీ ఒక్క నాయకుడు, కార్యకర్తలు సంపూర్ణమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. క్లస్టర్ ఇన్‌చార్జిలు వారికి కేటాయించిన గ్రామాలకు వెళ్లి గ్రామశాఖ అధ్యక్షుని ఆధ్వర్యంలో సర్పంచ్, ఎంపీటీసీ ముఖ్యనాయకుల సమక్షంలో ఎమ్మెల్యే రాజయ్య సందేశంతో కూడిన కరపత్రాలను ఇంటింటికి చేరేలా చూడాలని అన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు బొల్లం మణికంఠ, సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షులుపోకల శివకుమార్, మండల ప్రధాన కార్యదర్శి ముసిపట్ల విజయ్, మండల సమన్వయ కమిటీ కోఆర్డినేటర్లు నామాల బుచ్చయ్య, మడ్లపల్లి సునీత, రైతుసమన్వయ సమితి కోఆర్డినేటర్ గొరిగెరవి, ప్రచార కార్యదర్శి తాటికొండ వెంకటేశ్, తిప్పారపు రమ్య, దుబ్బాక హరీస్, మేడేస్వామి, శాగ సురేష్, శివరాత్రి రాజు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి టెన్నీస్ వాలీబాల్ క్రీడాకారులను సన్మానించిన సీఐ శ్రీనివాస్

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ఒరిస్సా రాష్ట్రంలోని కటక్‌లో జరిగిన జాతీయస్థాయి టెన్నిస్ వాలీబాల్ కాంపిటీషన్‌లో జనగామ జిల్లాకు చెందిన ఇద్దరు క్రీడాకారులు పాల్గొనడం జరిగింది. నర్మెట జడ్పీఎస్ఎస్ స్కూల్ విద్యార్థి అంగోతు గణేష్, వడ్లకొండ గ్రీన్‌వుడ్ హైస్కూల్ విద్యార్థి మోటె అఖిల్, జాతీయ టెన్నిస్ వాలీబాల్ క్రీడల్లో పాల్గొనడం సంతోషకరమని సీఐ ఎలబోయిన శ్రీనివాస్ యాదవ్ ప్రశంసించారు. ముమ్ముందు జాతీయస్థాయి నుంచి జాతీయస్థాయికి ఎదగాలని జనగామ జిల్లాకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకరావాలని శ్రీనివాస్ యాదవ్ క్రీడాకారులనుద్దేశించి మాట్లాడారు. క్రీడాకారులకు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా పోలీస్ డిపార్ట్‌మెంట్ ముందుంటుందని ఈసందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ జడ్పీస్కూల్ పీడీ పోగుల నరేందర్‌గౌడ్, వడ్లకొండ గ్రీన్ వుడ్ ప్రిన్సిపాల్ సలావుద్దీన్, ఎర్రగొల్లపహాడ్ గ్రామసర్పంచ్ రేణుక శంకర్, నర్మెట మండల కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు మోహన్, జాతీయ సీనియర్ కబడ్డీ క్రీడాకారులు సురేందర్, మోటె సత్యం, బానోతు యాకన్న, సంపత్, గణేష్, కిరణ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్‌పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్‌పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జనగామ మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కొన్నె మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేయగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగామ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని జెండా ఎగురవేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాజీ, జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ఇందిర పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఓబీసీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ కర్రె రాజశేఖర్ జిల్లానాయకులు కట్ల కృష్ణ, బడికె కృష్ణస్వామి, పంపర మల్లేశం, యూత్‌కాంగ్రెస్ జనగామ పట్టణ అధ్యక్షుడు యండి.మజీద్, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల సతీష్, మండల ఉపాధ్యక్షులు గుజ్జుల మధు, యండి.సర్వర్ పాల్గొన్నారు.

**-పాలకుర్తిలో..:**

కాంగ్రెస్‌పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ జెండాను మండలపార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలోగంగు కృష్ణమూరినత, మల్లారెడ్డి, కారుపోతుల శ్రీనివాస్, యాకసోమయ్య, హరీష్, ఐలేష్, మహేష్, సురేష్, భాస్కర్, చంద్రయ్య, సలీంకుమార్, బైరుభార్గవ్, పెనుగొండ రమేష్, సంపత్,వెంకటేశ్వర్‌రావు, కమ్మగాని శ్రవణ్, పులిభాస్కర్, వెంకన్న, గణేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

**-స్టేషన్‌ఘన్‌పూర్‌లో..:**

కాంగ్రెస్‌పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్టేషన్‌ఘన్‌పూర్ మండలపార్టీ అధ్యక్షులు జులుకుంట్ల శిరీష్‌రెడ్డి ఆధ్వర్యంలో డివిజన్‌కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద పార్టీజెండాను ఆవిష్కరించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ రాష్ట్ర కార్యదర్శి చేపూరి వినోద్ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చింత ఎల్లయ్య, మండల ఉపాధ్యక్షుడు కోరుకొప్పుల మహేందర్, కిసాన్‌సెల్ మండల అధ్యక్షులు సింగపురం వెంకటయ్య, మండల ప్రధాన కార్యదర్శి సింగపురం నాగయ్య, గట్టు కోటేశ్వర్, నక్కపాపయ్య, మహిళ మండల అధ్యక్షురాలు చింత జ్యోత్స్న పాల్గొన్నారు.

**-బచ్చన్నపేటలో..:**

మండలకేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వంచ వెంకట్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మాచారి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేసి అనంతరం కేక్ కట్‌చేసి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నల్లగోని పుష్పబాలకిషన్‌గౌడ్, దేవరకొండ రమేష్, గార్లపాటి మహిపాల్‌రెడ్డి, నీల మల్లేశ్, పిన్నింటి నారాయణరెడ్డి, గనిగౌడ్, గోలి బుచ్చిరాజు, ఈదులకంటి వెంకట్‌రెడ్డి, లింగాలశ్యాం సుందర్‌రెడ్డి, కొండ సిద్దయ్య, వెంకట్‌రెడ్డి, యూసుఫ్; నర్సిరెడ్డి, సందెల రాము, కొయ్యడ శ్రీనివాస్, ఎండి.పాషా, అవదూత శ్రీనివాస్, మోహన్‌రెడ్డి, బండారు మల్లయ్య, ఎద్దునాగయ్య, మిన్నలాపురం సిద్దులు, రామకృష్ణ, వెంకటేశ్, అబ్బులు, భాస్కరాచారి పాల్గొన్నారు.

**-కొడకండ్లలో..:**

కాంగ్రెస్‌పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కొడకండ్ల మండల కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరావత్ సురేష్‌నాయక్ జెండాను ఎగురవేశారు. ఈసందర్భంగా సురేష్‌నాయక్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నూనెముంతల సోమనర్సయ్య, మండల ప్రధాన కార్యదర్శి మురారి శెట్టి అంజయ్య, దూదిమెట్ల యాకేష్‌యాదవ్, సుధీర్‌నాయక్, ధర్మారపు బిక్షపతి, వలబోజు రమేష్, జాటోత్‌రాహుల్‌నాయక్, హేమని నాయక్, భూక్యశ్రీనునాయక్, ఉల్లి అంజనేయులు, గిర్నితండా గ్రామపార్టీ అధ్యక్షులు సుధీర్‌నాయక్, దోర్నం సోమయ్య, పరుశరామ్ తదితరులు పాల్గొన్నారు.

**-దేవరుప్పులలో..:**

కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు కాంగ్రెస్‌పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో కామారెడ్డి గూడెం ఎంపీటీసీ మహ్మద్ జాకీర్‌హుస్సేన్, మేడ ఎల్లయ్య, భూక్య సజ్జన్‌నాయక్, మహ్మద్ షబ్బీర్, బోనగిరి యాకస్వామి, బానోతు శ్రీనునాయక్, రెడ్డి రాజుల రమేష్, బట్ట అబ్బయ్య, కొంగరి ఉమేష్, ఉప్పులప్రకాష్, చింత శ్రీకాంత్ పాల్గొన్నారు.

**- జఫర్‌గడ్‌లో..:**

కాంగ్రెస్‌పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. మండలకేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ జెండాను ఆవిష్కరించి పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు తాటికాయల రాజేందర్, మాజీ జడ్పీటీసీ పుట్టపురి సదయ్య, సంచర్ల లత యాదగిరి, ఒరుగంటి రాజు, మెరుగు ఎల్లాగౌడ్, వార్డుసభ్యులు పుట్టపురి రాధిక విజయ్‌గౌడ్, మంచాల మమత, అనిల్, గ్రామశాఖ అధ్యక్షులు మామిడి శీనయ్య, సముద్రాల సారంగం, సత్యనారాయణ, బక్కం కొమురయ్య, తాటికాయల యాకయ్య, మంచాల రాజు, గుడ్డేటి ఎల్లయ్య పాల్గొన్నారు.











## బీఆర్ఎస్‌లో భారీగా చేరిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు

*లింగాలఘణపురం, డిసెంబరు28 ప్రభాతవార్త :*

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లింగాలఘణపురం మండలం నేలపోగుల గ్రామానికి చెందిన వందమంది కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు మండలపార్టీ అధ్యక్షులు బస్వగాని శ్రీనివాస్, మండల సమన్వయ కర్త బొల్లంపల్లి నాగేందర్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు దూసరి గణపతి, గ్రామశాఖ అధ్యక్షుడు కడకంచి యాదగిరి, మండల నాయకులుగుగ్గిల్ల హరికృష్ణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాజయ్య సమక్షంలో పార్టీలో చేరారు. ఈసందర్భంగా వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరిన వందమంది నాయకులకు, కార్యకర్తలకు వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య పార్టీ గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేమాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పార్టీలకు అతీతంగా రాష్ట్రంలో ఉన్న అన్ని గ్రామాలను సర్వతోముఖాభివృద్ధి చేయడానికి చేస్తున్న కార్యక్రమాలకు ఆకర్షితులై బుధవారం పార్టీలో చేరిన వారిని హృదయపూర్వకంగా బీఆర్ఎస్‌పార్టీలోకి ఆహ్వానిస్తున్నారని తెలిపారు. నూతనంగా పార్టీలో చేరిన వారిని వారి స్థాయికి తగ్గకుండా బీఆర్ఎస్ పార్టీలో సముచిత స్థానం కల్పించడమే కాకుండా నేలపోగుల గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు. పార్టీలో చేరిన వారిలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు గుగ్గిళ్ల కొమురయ్య, మాజీ ఎంపీటీసీ గుగ్గిళ్ల యాదయ్య, వార్డుసభ్యులు ఆకుల కరుణ కరుణాకర్, మైల సాయిలు, మరాఠీ స్వామి, గుగ్గిళ్ల స్వామి, ఆకుల ఉప్పలయ్య, ఆకుల అనిల్, ఆకుల భాస్కర్, గుగ్గిళ్ల నర్సయ్య, గొలనుకొండ నాగరాజు, మండల యూత్ కాంగ్రెస్ గుగ్గిళ్ల రాజు, గుగ్గిళ్ల కరుణాకర్‌తోపాటు వీరి కుటుంబ సభ్యులు బీఆర్ఎస్‌పార్టీలో చేరారు. కార్యక్రమంలో దిశకమిటీ సభ్యులు ఉడుగుల భాగ్యలక్ష్మీ, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు దూసరి గణపతి, గట్టగళ్ల శ్రీహరి, వట్టిపెల్లి సంపత్, హరికృష్ణ, కడకంచి యాదగిరి పాల్గొన్నారు.



# కాటారం వార్త

## కాంగ్రెస్ నేత రాజేశ్వరరావుకు కన్నీటి వీడ్కోలు

**-పార్టీలకు అతీతంగా పాల్గొన్న నేతలు, ప్రజలు -పార్థీవ దేహన్ని మోసిన ప్రజాప్రతినిధులు**



**కాటారం, డిసెంబర్ 28, ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ సీనీయర్ నాయకులు, మాజీ జెడ్పీటీసీ, మాజీ సర్పంచ్ పుల్లూరి రాజేశ్వర్ రావు పార్టీలకు అతీతంగా రాజకీయనేతులు, ప్రజలు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో బుధవారం ఆయన స్వగృహన్ని సందర్శించి పలువురు నేతలు రాజేశ్వరరావు పార్థీవ దేహంపై పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. మంగళవారం గుండెపోటు రావడంతో వరంగల్‌లోని ఒప్రయివేటు ఆసుపత్రికి తీసుకువెళ్లి చికిత్స అందిస్తుండగా సాయంత్రం 4గంటల ప్రాంతంలో తుది శ్వాస విడిచారు. మంగళవారం సాయంత్రం మృతదేహన్ని గారెపల్లి కూడలి మీదుగా స్వగృహం వరకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రాజేశ్వరరావు అమర్ రహే అంటూ పాదయాత్రలో ఘన నివాళి అర్పించారు. బుధవారం ఉదయం మంథని ఎమ్మెల్యే, మాజీ మంత్రి, ఏఐసిసి కార్యదర్శి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు రాజేశ్వరరావు పార్థీవదేహన్ని సందర్శించి, పుష్పగుచ్ఛాలతో ఘనంగా నివాళులర్పించారు. రాజేశ్వరరావు మరణం తీరని లోటని శ్రీధర్‌బాబు అన్నారు. రాజేశ్వరరావు అంత్యక్రియల్లో పాల్గొని అంతిమయాత్రలో శ్రీధర్‌బాబు పాల్గొని పార్థీవ దేహన్ని మోశారు. మంథని మున్సిపల్ ఛైర్‌పర్సన్ పుట్ట శైలజ రాజేశ్వరరావు పార్థీవదేహన్ని సందర్శించి, ఘనంగా నివాళులర్పించారు. డిసిసి అధ్యక్షుడు ఐత ప్రకాష్ రెడ్డి పారీంథవదేహంపై పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. పిఏసిఎస్ ఛైర్మన్, బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ రెడ్డి పుష్పగుచ్ఛాలు ఉంచి అంతిమయాత్రలో పాల్గొన్నారు. రాజకీయాలకు అతీతంగా పలువురు నేతలు పాల్గొని రాజేశ్వరరావు పార్థీవదేహనికి పుష్పగుచ్ఛాలు ఉంచి అంతిమ యాత్రలో పాల్గొన్నారు. టిడిపిలో చురుకైన నాయకునిగా రాజేశ్వరరావు వ్యవహరించారు. అనంతరం అప్పట్లో మంథని ఎమ్మెల్యే, ఉమ్మడి రాష్ట్ర శాసనసభాధిపతిగా వ్యవహరిస్తున్న శ్రీపాదరావు నాయకత్వానికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరారు. అప్పటి నుండి కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతానన్న మాటలకు కటుట్బడి ఉన్నట్లుగా చివరి శ్వాస విడిచే వరకు కాంగ్రెస్ పార్టీలోనే రాజేశ్వరరావు తుది శ్వాసవిడిచారు. రాజేశ్వర్ రావు పార్థీవదేహన్ని టిడిపి సీనీయర్ నాయకులు అందే భాస్కరచారి, బిజేపి నాయకులు బొమ్మన భాస్కర్ రెడ్డి , బండం వసంతరెడ్డి, పూసాల రాజేంద్రప్రసాద్ ఇతర పార్టీల నాయకులు సందర్శించి నివాళులర్పించారు. అదేవిధంగా రాజేశ్వరరావుకు సన్నిహితులగా ఈప్రాంతంలోని ప్రముఖ వ్యక్తులుగా రాణించిన ఊర కమల మనోహర్ రావు మెమోరియల్ ట్రస్ట్ నిర్వాహకులు ఊర నందగోపాల్ రాజేశ్వర రావు పార్థీవ దేహన్ని సందర్శించి పుష్పగుచ్ఛాలతో నివాళుర్పించిన అనంతరం శవయాత్రలో పాల్గొని మోశారు. అయ్యప్పస్వామి దూవాలయంలో అయ్యప్ప ధీక్షధారణ స్వాములు రాజేశ్వరరావు మృతికి సంతాపం ప్రకటిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. మండలకేంద్రంలోని వ్యాపార సముదాయాలు స్వచ్ఛంధంగా బంద్ పాటించారు. కుల మతాలకు అతీతంగా ప్రజలు, సన్నిహితులు రాజేశ్వంరావు అంతిమయాత్రలో పాల్గొని కన్నీటి వీడ్కోలుతో సాగనంపారు.

## ప్రతపగిరి గుట్టను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి..

**-సమీక్ష సమావేశంలో కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు**



**కాటారం, డిసెంబర్ 28, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపిపి పంతకాని సమ్మయ్య అధ్యక్షతన బుధవారం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, జిల్లా అదనపు కలెక్టర్ దివాకర టియస్ మండలంలోని ప్రధాన సమస్యలపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యంగా అటవీశాఖ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. చారిత్రాత్మకమైన ప్రతాపగిరి గుట్టను పార్యటక కేంద్రంగా తీర్చిదిద్దడానికి ఎస్టిమేట్స్ సిద్ధం చేయాలని అటవీశాఖ, ఇంజనీరింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. గుట్టపైకి రోడ్డు, త్రాగునీటి సౌకర్యం తదితర మౌళిక సదుపాయాలను కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని, వచ్చే నెలలో జరిగే జాతరను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నట్లుగా తెలిపారు. అనంతరం కాటారం మండలకేంద్రంలోని తిమ్మనకుంటను సర్వే చేసి క్రీడా ప్రాంగణంగా కేటాయించేందుకు గాను ఐబి అధికారులు రెండు రోజుల్లోగా నివేదికను సమర్పిస్తామని తెలిపారు. 501, 418, 94సర్వే నంబర్‌లను సర్వే చేసి అర్హులకు పట్టాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. మండలంలో పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వ భూములను సర్వే చేసి అర్హులకు పట్టాలు అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈసమావేశంలో తహశీల్దార్ తిప్పర్తి శ్రీనివాస రావు, ఎఫ్‌డిఓ వజ్రారెడ్డి, ఐబి అధికారి యాదగిరి, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చింతకాని యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ కమిటీ ఏర్పాటు

**-అధ్యక్షునిగా రాకేష్, ప్రధాన కార్యదర్శిగా చకినాల ప్రశాంత్**



**కాటారం, డిసెంబర్ 28, ప్రభాతవార్త**

కాటారం మండలంలోని చింతకాని గ్రామపంచాయతీకి చెందిన అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా భూపెల్లి రాకేష్, ఉపాధ్యక్షులుగా పొట్ట రాజేందర్, తడాండ్ల మనోజ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా చకినాల ప్రశాంత్, కార్యదర్శిగా ఆత్కూరి నరేష్, సలహదారునిగా బీరెల్లి కరుణాకర్, కోశాధికారిగా అరిగెల ప్రవీణ్, సభ్యులను ఎన్నుకున్నారు.

## జాతీయ స్థాయిలో రానించిన విద్యార్థికి ఘన సన్మానం



**నల్లబెల్లి, డిసెంబర్ 28, ప్రభాతవార్త**

ఇటీవల మహారాష్ట్రలో జరిగిన జాతీయ స్థాయి సైకిల్ పోటీలో రాణించి ద్వితీయ స్థానం సాధించిన కొండాపూర్ గ్రామానికి చెందిన రాజబోయిన సంజనను స్థానిక సర్పంచ్ గూబ తిరుపతమ్మ రాజు, ఉపసర్పంచ్ మన్మోహన్‌రెడ్డిలు మంగళవారం ఘనంగా జన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యనభ్యాసిస్తున్న సంజనను అక్కడి ఉపాధ్యాయులు సైకిలింగ్‌లో మంచి నేర్పరి తనాన్ని చూపించి జాతీయ స్థాయిలో రాణించే విధంగా తీర్చిదిద్దడం అభినందనీయమని అటు ఉపాధ్యాయులను, ఇటు తల్లిదండ్రులను వారు అభినందించారు. అనంతరం విద్యార్థికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బాదిత తల్లిదండ్రులు, కోచ్ శ్రీకాంత్, స్థానిక ప్రభుత్వ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు స్వెటర్స్ పంపిణీ



**పోచమ్మమైదాన్, డిసెంబర్ 28, ప్రభాతవార్త**

వరంగల్ మహానగరపాలక సంస్థ ద్వారా శీతాకాలంలో అందజేస్తున్నటువంటి స్వెట్టర్‌లు 28వ డివిజన్ కార్పోరేటర్ గందె కల్పన నవీన్ ఆధ్వర్యంలో డివిజన్‌లోని మున్సిపల్ కార్మికులకు స్వెటర్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వచ్చాక సీఎం కేసీఆర్ మున్సిపల్ కార్మికుల వేతనాలు పెండంతో పాటు వారి యోగక్షేమాలను కూడా దృష్టిలో పెట్టుకొని అన్ని విధాలుగా సహకారం అందిస్తున్నారని తెలిపారు. అనంతరం మున్సిపల్ కార్మికులు స్థానిక కార్పోరేటర్‌కు కృతజ్ఞతలు తెలిపి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్ రెడ్డి, జవాన్లు శ్రీనివాస్, అశోక్, బల్దియా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ సదస్సు గోడపత్రిక ఆవిష్కరణ



**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 28 ప్రభాతవార్త :**

కేయూ ఫార్మసీ విభాగంలో ఈనెల 30న జరుగు ఒకరోజు అంతర్జాతీయ సదస్సు "ఐకాన్ మైల్‌స్టోన్స్-డిస్కవరి ఆఫ్ టు బ్రెయిన్ మెడిసిన్స్" గోడపత్రికను బుధవారం వీసీ ఆచార్య టి.రమేష్ ఆవిష్కరించారు. ఈ సదస్సులో ప్రముఖ భారతీయ అమెరికన్ ఆచార్యులు డాక్టర్ సంబారెడ్డి, ఫార్మసీ కళాశాల విశ్రాంత ఆచార్యులు ఆచార్య ఎవిఎన్.అప్పారావు తదితరులు పాల్గొంటారని ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గాదె సమ్మయ్య తెలిపారు. గోడ పత్రిక ఆవిష్కరణలో లోడి ఆచార్య వై.నరసింహారెడ్డి, పాలకమండలి సభ్యులు డాక్టర్ జి.చంద్రమౌళి, రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు, పాఠ్యప్రణాళిక అధ్యక్షురాలు డాక్టర్ బి.స్వరూప రాణి తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# ప్రవేటీకరణకు వ్యతిరేకంగా నిరసన దీక్ష

*భూపాలపల్లి, డిసెంబర్ 28, ప్రభాతవార్త*

కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని బొగ్గు బ్లాకులను ప్రవేట్‌పరం చేసేందుకు కుట్ర పన్నుతున్న క్రమంలో సింగరేణి వ్యాప్తంగా గురువారం నిరసన దీక్ష చేపట్టడం జరుగుతుందని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం భూపాలపల్లి మాజీ వైస్ ప్రసిడెంట్ బడితెల సమ్మయ్య వెల్లడించారు. భూపాలపల్లి ఏరియాలోని గనులు, డిపార్ట్‌మెంట్‌ల వద్ద బుధవారం నిరసన దీక్ష చేపడుతున్న క్రమంలో విజయవంతం చేయాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలోని బీజేపి ప్రభుత్వం 88 బ్లాకులను బహిరంగ వేలంతో ప్రవేట్ సంస్థలకు అప్పగించటం జరిగిందని అన్నారు. అంతేకాకుండా సింగరేణికి చెందిన బ్లాకులను సైతం కార్పోరేట్ సంస్థలకు అప్పనంగా కేటాయించటం కోసం వేలం వేసేందుకు రంగం



సిద్ధం చేసిందని అన్నారు. ఇందుకు నిరసనగా భూపాలపల్లి సింగరేణి ఏరియాలో కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద నిరసన కార్యక్రమంను చేపట్టడం జరిగిందని వెల్లడించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధిగా భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి హాజరు అవుతున్నందున టీబీజీకేఎస్ నాయకులు, కార్యకరతలు నిరసన దీక్షకు అధిక సంఖ్యలో హాజరు కావాలని బడితెల సమ్మయ్య కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రత్నం సమ్మిరెడ్డి, ఏబూసి ఆగయ్య, తుమ్మేటి రఘోత్తంరెడ్డి, గౌరిపతిశర్మ, రాజిరెడ్డి, నల్లబెల్లి సదానందం, సాంబయ్య, బత్తుల వెంకటేశ్వర్లు, కొచ్చేర్ల రవికుమార్ తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు

*భూపాలపల్లిరూరల్, డిసెంబర్ 28, ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీ 138 ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పట్టణ అద్యక్షుడు ఇస్లావత్ దేవన్ ఆద్వర్యంలో జండా ఆవిష్కరణ చేశారు. డీసీసీ అద్యక్షుడు అయిత ప్రకాష్‌రెడ్డి, జిల్లా ఉపాద్యక్షుడు పసునూటి రాజేందర్, ఎస్టీ సెల్ జిల్లా చైర్మన్ పోరిక సమ్మయ్య, ఎన్ఎస్‌యుఐ జిల్లా అద్యక్షుడు బట్టు కర్ణాకర్, నాయకులు బుర్ర కోమురయ్య, మహేష్‌రెడ్డి, జంగిడి శ్రీనివాస్, బౌతు రాజేష్, పొనగంటి శ్రీనివాస్, రమణాచారి, సదానందం, ఫైతరి రాజు, కేతిరి సుభాస్, బొడ్డు అశోక్, విజేందర్, మోహన్, సతీష్, మట్టేవాడ సురేష్, పవన్‌కుమార్ పాల్గోన్నారు.

## పౌష్టికాహారం పంపిణీ చేసిన కౌన్సిలర్

*భూపాలపల్లి, డిసెంబర్ 28, ప్రభాతవార్త*



భూపాలపల్లి పట్టణంలోని 22వ వార్డులో బుధవారం అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహారంను కౌన్సిలర్ ముంజాల రవీందర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళలు, గర్భిణీలు, చిన్నారులకు పౌష్టికాహారంను అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ పద్మ, ఆశ వర్కర్ రజిత తదితరులు పాల్గోన్నారు.

## జడ్పీఎస్ఎస్‌లో కృత్యమేళ

*భూపాలపల్లి, డిసెంబర్ 28, ప్రభాతవార్త*

భూపాలపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో కాంప్లెక్స్ స్థాయిలో కృత్యమేళ 30 మంది ఉపాధ్యాయులు 82 కృత్యాలు తయారు చేసినట్లు కాంప్లెక్స్ హెచ్ఎం వాణి తెలిపారు. ఈ కార్యక్రమంను డీఈఓ ముద్దమల్ల రాజేందర్ ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాద్యాయులు కృత్యధార భోధన చేసినట్లయితే విద్యార్థులకు సులభంగా అర్ధమవుతుందని, గుణాత్మక విద్యను అందించినట్లయితే విద్యార్థులు మంచి మేదావులుగా తయారవుతారని వెల్లడించారు. ఉపాద్యాయులు తయారు చేసిన కృత్యాలు తెలుగు, గణితం, ఆంగ్లం, పరిసరాల పరిజ్ఞానం చాలా ఆకట్టుకున్నవని, కరోనా కాలం వలన రెండు సంవత్సరాలు విద్యార్థులు విద్యాభ్యాసంలో వెనకబడి ఉన్నారని, ప్రతి పాఠశాలలో ఉపాద్యాయులు తీవ్రంగా శ్రమిస్తూ విద్యార్థులను గాడిన పెట్టడానికి చక్కని అవకాశం కలిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఎంఓ కిషన్‌రావు, ఎఎంఓ లక్ష్మణ్, మండల విద్యాశాఖ అధికారి అజ్మీర దేవ, నోడల్ ఆఫీసర్ మండల రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గోన్నారు.



# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేసిన యువ నాయకుడు కేశబోయిన**

*చంద్రుగొండ, డిసెంబర్ 28 - ప్రభాతవార్త:*

చంద్రుగొండ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, జెడ్పీటీసీ కొనకండ్ల వెంకటరెడ్డి అధ్యక్షతన పార్టీ యువ నాయకుడు నరసింహారావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. చంద్రుగొండ ప్రధాన సెంటర్‌లో ఉన్న ఇందిరాగాంధీ విగ్రహానికి యువ నాయకుడు నరసింహారావుతో పూలమాల వేయించారు. అనంతరం భారీ కేక్‌ను జెడ్పీటీసీ కొనకండ్ల వెంకటరెడ్డి చేతుల మీదుగా కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమండలో మండలంలో ఉన్న అన్ని గ్రామాల్లో నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి రావడంతో ప్రధాన సెంటర్‌లో పండుగ వాతావరణం ఏర్పడింది. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అంటే సముద్రం లాంటిదని, కాంగ్రెస్ పార్టీ గురించి తెలుసుకున్న వారు ఎవరూ ఆ పార్టీ లీడర్ అన్నారు. అలాంటిది తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాందీ మాట తప్పకుండా తెలంగాణ ఇచ్చినారన్నారు. అలాంటి పార్టీకి



ద్రోహం చేసి కుటుంబ పాలన పాలించే వారికి పగ్గాలు ఇవ్వడంతో నేడు తెలంగాణ రాష్ట్రం పరిస్థితి ఏంటో పరిస్థితి అంత ప్రజలకు అర్ధమవుతుంది. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో కుటుంబ పాలనకు గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. గత కొన్ని సంవత్సరాల క్రితం చంద్రుగొండలో ఒకరిద్దరు కార్యకర్తలు ఉన్న కాంగ్రెస్ పార్టీ నేడు వందల సంఖ్య పెరిగి అది కాస్త వేల సంఖ్యలో పెరిగేందుకు యువత ముందుకు వస్తుందన్నారు. అందులోనే భాగంగా యువ నాయకుడు చేతుల మీదుగా కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. మండల నాయకులందరూ కూడా యువ నాయకుడిని మండల అధ్యక్షులుగా ఏకాభిప్రాయంతోనే ఓ పేరు ఆయనే కేశబోయిన నరసింహారావు పేరును ప్రతిపాదించినాము. అందులోనే భాగంగా బుధవారం జరిగిన కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అంతా అతనే దగ్గరుంఇ వేడుకలు నిర్వహించడం జరిగిందన్నారు. అన్ని పార్టీల లాగానే మా పార్టీలు కూడా చిన్న చిన్న సమస్యలు ఏమైనా ఉన్నా కొద్ది రోజుల్లో పరిష్కరించుకొని త్వరలోనే అందరం ఒకే తాటిపై వచ్చి కాంగ్రెస్‌కు పట్టం కట్టే లక్ష్యంగా ప్రతీ ఒక్క నాయకుడు కార్యకర్తలు ముందుకు వస్తున్నారన్నారు.

**- ఆవిర్భావ వేడుకల్లో పలువురు నాయకులు**

బుధవారం చంద్రుగొండలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో మండలంలో పలువురు గైర్హాజరయ్యారు. మండలంలో నూతనంగా అధ్యక్షుడుగా నియామక పత్రాన్ని తెచ్చుకున్న నాయకుడు మండల అధ్యక్షుడుపై భిన్నాభిప్రాయాలు ఎదుర్కొంటున్న నాయకుడే ఈ కార్యక్రమానికి గైర్హాజరు కావడం కార్యక్రమం అయిపోయిన వెంటనే సెంటర్‌లో ప్రత్యక్షం అవడం చూస్తే మండలంలో అధ్యక్షుడు మారుతున్నాడు అనడానికి బలం చేకూరుతున్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొర్ర సురేష్, దయాకర్, అప్పారావు, అంతటి రామకృష్ణ, రామారావు, రుక్మిణి, నరసింహారావులు పాల్గొన్నారు.

# మిస్టర్ సింగరేణిగా నిలిచిన శ్రీనివాసరెడ్డి

*భూపాలపల్లి, డిసెంబర్ 28, ప్రభాతవార్త*

మిస్టర్ సింగరేణిగా భూపాలపల్లి ఏరియాకు చెందిన సుంకరి శ్రీనివాస్‌రెడ్డి నిలిచారు. వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో 2022=23 సంవత్సరంకు గాను శ్రీరాంపూర్‌లో నిర్వహించిన బాడీ బిల్డింగ్ పోటీలలో భూపాలపల్లి ఏరియాకు చెందిన సుంకరి శ్రీనివాస్‌రెడ్డి అల్‌రౌండ్ ప్రతిభ కనబరచి మిస్టర్ సింగరేణిగా నిలిచినట్లు అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం తెలిపారు. శ్రీరాంపూర్‌లో నిర్వహించిన కంపనీ స్థాయి పోటీలలో భూపాలపల్లి ఏరియా నుండి 61 కేజీల వెయిట్ లిఫ్టింగ్‌లో బానోత్ రమేష్, 120 పవర్ లిఫ్టింగ్‌లో బి తిరుపతి, యాసీన్ మీర్జ, 105 కేజీల పవర్ లిఫ్టింగ్‌లో బోగి శ్రీనివాస్ ప్రధమ స్థానంలో నిలిచారు. మహిళల విభాగంలో 52 కేజీల విభాగంలో ఉదయ, 63 కేజీల పవర్



లిఫ్టింగ్‌లో రేణుక, 72 కేజీల విభాగంలో శ్వేత పవర్ లిఫ్టింగ్‌లో ప్రధమ స్థానంలో, 66 కేజీల రఘు, 55 కేజీల విభాగంలో ఆర్ కనకయ్య, 89 కేజీల విభాగంలో కత్తెరశాల, 109 వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో తిరుపతి ద్వితీయ స్థానంలో గెలుపొందటం జరిగింది. 60 కేజీల విభాగంలో శ్రీకాంత్, 65 కేజీల విభాగంలో సునిత, 85 కేజీల బాడీ బిల్డింగ్‌లో ఎస్ శ్రీనివాసరెడ్డి ప్రధమ స్థానంలో నిలిచారు. పవర్ లిఫ్టింగ్‌లో స్ట్రాంగ్ ఉమన్ ఆఫ్ సింగరేణి 2022=23 పి స్వేత స్వంతం చేసుకున్నట్లు తెలిపారు. కాగా కోలిండియా పోటీలకు ఎంపికైన క్రీడాకారులను ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు అభినందించినట్లు అధికార ప్రతినిధి అజ్మీర తుకారం తెలిపారు.

## గ్రామ స్థాయిలో న్యూడెమొక్రసీని బలోపేతం చేయాలి

**- సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ డివిజన్ కార్యదర్శి హెచ్. లింగన్న**

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, డిసెంబర్ 28, (ప్రభాతవార్త):*

జిల్లాలో గ్రామ స్థాయి నుండి సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ (చంద్రన్న) పార్టీని బలోపేతం చేయాలని మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి హలావత్ లింగ్యానాయక్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో పార్టీ కార్యాలయంలో డివిజన్ కమిటీ నాయకుడు ఎస్‌కె. తాజ్‌పాషా మాతృసంస్థ అయిన సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ పార్టీలో జిల్లా నాయకులు ఎస్‌కె బాబన్న, మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి హెచ్ లింగన్న ఆధ్వర్యంలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా హెచ్. లింగన్న, ఎస్‌కె. బాబన్నలు మాట్లాడుతూ విప్లవ పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేయడానికి విడిపోవడం కంటే సంఘటితంగా ఉండి బలమైన విప్లవ పార్టీ నిర్మాణాన్ని ఏర్పాటుచేయవలసిన అవసరం ఉందని అందుకు విప్లవ శ్రేణులంతా ఒకే తాటి మీదికి రావలసిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు. తాజ్‌పాషా గత 35 సం॥లుగా విప్లవోద్యమంలో పని చేస్తున్నానని కొన్ని చిన్న చిన్న కారణాలతో దూరంగా ఉంటూ వచ్చానని అంటూ నిర్మాణపరంగా చర్చించుకొని పరిష్కరించుకోవాల్సిన అంశాలని తను గుర్తించి తిరిగి మాతృ సంస్థలోకి రావటాన్ని ఆహ్వానిస్తున్నామన్నారు. దోపిడీ పాలకవర్గాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టి ప్రజా ఉద్యమాన్ని నిర్మించడానికి విప్లవ శక్తులు ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు తెల్లబోయిన లక్ష్మయ్య, సామ పావయ్య, పర్వత కోటేష్, ఎండి జబ్బర్, హేమ్లా, సురేష్, తదితరులు పాల్గొన్నారు.




## లే అవుట్ అనుమతులు పొందుటకు అవగాహన సదస్సు

**- మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి**

*మహబూబాబాద్, డిసెంబర్ 28, (ప్రభాతవార్త):*

రియల్ ఎస్టేట్ వ్యాపారులకు లే అవుట్ అనుమతులు పొందుటకు అవగాహన సదస్సు ఏర్పాటుచేసినట్లు మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గతంలో వెబ్‌సైట్ ఇబ్బందుల వల్ల అనుమతులు తీసుకోవడంలో ఆలస్యం జరిగిందని, ఇప్పటినుండి లే అవుట్ అనుమతుల కోసం టిఎస్‌బిపాస్ పోర్టల్ ద్వారా 21 రోజుల్లో అనుమతి పొందవచ్చని, వ్యాపారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధరఖాస్తు చేసుకోవాలని వారికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి, వైస్ చైర్మన్ ఎండి ఫరీద్, అధికారులు నవీన్, ప్రవీణ్, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు.



## మార్కెట్లో ఈనామ్ విధానాన్ని రద్దు చేయాలి

**- రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గునిగంటి రాజన్న**

*మహబూబాబాద్ అగ్రికల్చర్, డిసెంబర్ 28, (ప్రభాతవార్త):*

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు వ్యతిరేక ఈనామ్ విధానాన్ని రద్దు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గునిగంటి రాజన్న అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో వ్యవసాయ మార్కెట్లో ధాన్యాన్ని పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనామ్ విధానం వల్ల రైతులకు తీవ్ర నష్టం కలుగుతుందని, గతంలో ధాన్యం, పత్తికి అవసరాలకు ఏ కుప్పకు ఆ కుప్ప వరకు పాట పాడడం వలన రైతులకు న్యాయం జరిగేదని, ఇప్పుడు ఈనామ్ విధానం రావడం వల్ల ఆన్‌లైన్‌లో ఇష్టం వచ్చినట్లు ధరలు నిర్ణయించి రైతులను మోసం చేస్తున్నారని మండి పడ్డారు. ఈ కార్యక్రమంలో నాయకులు నల్లపు సుధాకర్, వీరన్న, వెంకన్న, మంగ్యా, రాము, తదితరులు పాల్గొన్నారు.



## రైతుల ఆదాయం రెట్టింపు చేయాలి

**- అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పాయం చిన్న చంద్రన్న**

*మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 28, (ప్రభాతవార్త):*

అన్నదాతల కష్టాలను తీర్చి ఆదాయం రెట్టింపు చేస్తానన్న ప్రధాని నరేంద్ర మోడీ రైతాంగాన్ని, దేశ ప్రజలను గాలికి వదిలేసి అంబాని, ఆదానిలను ప్రపంచ కుబేరులుగా మార్చారని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పాయం చిన్న చంద్రన్న అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ చిన్న, సన్నకారు రైతులు వ్యవసాయ కార్మికులను అనేక అవస్థల పాలు చేసిందన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం గత 8 సం॥లుగా బోనస్ హామీలను అమలు చేయలేదని, ధరణి పేరుతో రైతులను అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. అనంతరం సంఘ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పున్నం ప్రభాకర్, ఉపాధ్యక్షులుగా నూతక్కి మధుసూధనరావు, ప్రధాన కార్యదర్శి ములుకూరి జగ్గన్న, సహాయ కార్యదర్శిగా జంపాల మల్లేష్, కోశాధికారిగా రాజేశ్వర్‌రెడ్డితో పాటు మిగతా కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.



## నిరుపేదల గుండె నిండా కాంగ్రెస్ జెండా

**- గ్రామ గ్రామాన జెండా ఆవిష్కరణలు**

*మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 28, (ప్రభాతవార్త):*

దేశంలో కాంగ్రెస్ పార్టీ నిరుపేదల గుండెల్లో నిలిచిందని అనేక సంక్షేమ పథకాలు సామాన్య వ్యక్తుల వరకు చేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాలదేనని నాయకులు అన్నారు. బుధవారం మండలంలోని రెడ్యాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ 138 ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్తిరెడ్డి, నర్సింగ్ శ్రీనివాస్ యాదవ్, కుడుముల సురేందర్ రెడ్డి, సామ రాజవర్ధన్ రెడ్డి, సామ వెంకట్రామ నర్సయ్య, మల్లయ్య, సోమయ్య, సురేందర్, వార్డు సభ్యులు ఇమామ్, వీరన్న, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## జీవితంలో ఉన్నత లక్ష్యాన్ని సాధించాలి

**- జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి రామరాజు శంతన్**

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, డిసెంబర్ 28, (ప్రభాతవార్త):*

జీవితంలో ఉన్నత లక్ష్యాన్ని సాధించాలనే దృఢ సంకల్పమే మనిషికి



విజయ తీరాలకు చేరుస్తుందని జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి రామరాజు శంతన్ అన్నారు. బుధవారం జిల్లా సబ్‌రిజిస్ట్రార్ హరికోట్ల రవి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఖమ్మంలోని ఆయన నివాసంలో పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు గొర్రె చిట్టిబాబు, కాంగ్రెస్ నాయకులు తిప్పర్తి శ్రీధర్, ఆశాభవన్ పాస్టర్ విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

**- సిఐటియు మండల కన్వీనర్ కె. రాంబాబు**

*మరిపెడ, డిసెంబర్ 28, (ప్రభాతవార్త):*

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని




సిఐటియు మండల కన్వీనర్ కాగిత రాంబాబు అన్నారు. బుధవారం మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రజా సంఘాల కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ నేడు ఖమ్మం పట్టణంలో జరుగు మహాసభలకు పార్టీలకు, కులాలకు, మతాలకతీతంగా హాజరు కావాలన్నారు. కార్మికుల, కర్షకుల శ్రమను అప్పనంగా దోచుకుంటూ కార్పోరేట్ శక్తులకు కష్టజీవుల్ని కట్టు బానిసలుగా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాణాల రాజన్న, సత్యనారాయణ, ఇమాం సాబ్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీల పట్ల జాగ్రత్తలు పాటించాలి

**- జిల్లా ఉపవైద్యాధికారి అంబరీష**

*మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 28, (ప్రభాతవార్త):*

జిల్లా వ్యాప్తంగా ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది గర్భిణీల పట్ల జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఉపవైద్యాధికారి అంబాల అంబరీష అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని లయన్స్ క్లబ్ కార్యాలయంలో ఏఎన్ఎంలకు, వైద్య సిబ్బందికి శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు భవాని, విజయ్ కుమార్, శ్రీనివాస్, రుక్మొద్దీన్, మంగమ్మ, ఏఎన్ఎంలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఆలయ అభివృద్ధికి కృషి చేయాలి

### - సర్పంచ్ సూరనాయక్

*మరిపెడ, డిసెంబర్ 28, ప్రభాతవార్త:*

నూతనంగా నిర్మించిన ఆలయంలో బంగారు మైసమ్మ ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని ఆలయ చైర్మన్, సర్పంచ్ సూరనాయక్ అన్నారు. బుధ



వారం మండలంలోని వెంకట్యా తండా గ్రామ పంచాయితీ పరిధిలో నూతనంగా ఆలయాన్ని నిర్మించి బంగారు మైసమ్మ ప్రతిష్టాపన మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సహాయ సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేసుకున్నామన్నారు. మహిళలు బోనాలు ఎత్తుకుని నైవేద్యంతో మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయం భక్తులతో కిటకిటలాడుతూ గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి విజేతలకు అభినందనలు

*మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 28, ప్రభాతవార్త:*

ఈ నెల 27న హైద్రాబాద్‌లో తెలంగాణ గణిత ఫోరం నిర్వహించిన రాష్ట్ర



స్థాయి గణిత ప్రతిభ పోటీలలో మండలంలోని కంబాలపల్లి ప్రభుత్వోన్నత పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థిని ఇందుర్తి సాయిలేఖ్య రాష్ట్ర స్థాయిలో ఇంగ్లీషు మీడియం విభాగంలో ప్రతిభను ప్రదర్శించి బహుతులు పొందారు. అందుకు బుధవారం పాఠశాల ఆవరణలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ రమేష్ బాబు, ఉపాధ్యాయులు సతీష్ కుమార్, నరేష్ కుమార్, శ్రీధర్ రెడ్డిలు అభినందనలు తెలిపారు.

## అంబేద్కర్ విగ్రహానికి స్టాండు ఏర్పాటుచేయాలి

### - తెలంగాణ గిరిజన సంఘం మండలాధ్యక్షులు బానోత్ దేవా

*కురవి, డిసెంబర్ 28, ప్రభాతవార్త:*

అంబేద్కర్ విగ్రహానికి స్టాండు ఏర్పాటుచేయాలని తెలంగాణ గిరిజన సంఘం మండలాధ్యక్షులు బానోత్ దేవా నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో మండల కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ సెంటర్లో భారత రాజ్యాంగ నిర్మాత డా॥ బాబాదసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి స్టాండు ఏర్పాటుచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధరావత్ తిరుపతి నాయక్, బానోత్ దేవేందర్, మాలోత్ కిషన్, తదితరులు పాల్గొన్నారు.



## దేశసేవకు పునరంకితం అవుదాం

### - కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సాజిద్‌ఖాన్

*నేరడిగొండ,ప్రభాతవార్త:*

దేశసేవకు పునరంకితం అవుదామని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సాజిద్‌ఖాన్ అన్నారు. నేరడిగొండ మండల కేంద్రంలో బోథ్ నియోజక వర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ ఆధ్వర్యంలో 138వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయ నుంచి పట్టణ ప్రధాన వీధుల గుండా కాంగ్రెస్ పార్టీ జెండాలతో, పెద్ద ఎత్తున నినాదాలు, బాణ సంచా కాలుస్తూ చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం వెళ్లే చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగుర వేశారు. అనంతరం బహిరంగ సభ నిర్వహించారు. 138 సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ ఆ దేశాన్ని, ఈ దేశ ముఖచిత్రాన్ని నిర్మించిందని దేశంలో విద్య, ఉపాధి, ఆరోగ్య,సాంఘిక అసమానతలు తొలగించి దేశాన్ని విజ్ఞాన వైపు నిర్మించడానికి అనేక సంస్థలు ఏర్పాటు చేసిందని అన్నారు. ఈకార్యక్రమంలో నేరడిగొండ మండల అధ్యక్షులు ఆడే వసంత్‌రావు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధర్, బోథ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుల ప్రపుల్ చందర్‌రెడ్డి ఇచ్చోడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మహిముద్‌ఖాన్, జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, జిల్లా ఎస్టీ సెల్ చైర్మన్ సెడ్మకి ఆనంద్‌రావు, సేవాదళ్ జిల్లా కన్వీనర్ మోతిరాం, ఎస్సీ సెల్ నియోజక వర్గం అధ్యక్షులు కోత్తూరి లక్ష్మణ్, మైనార్టీ సెల్ చైర్మన్ ముస్తాఫ, యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు జక్క బాపురెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ అధికార ప్రతినిధి ఎండి సద్దాం, కార్యకర్తలు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ

*ఏటూర్‌నాగారం,డిసెంబర్ 28, ప్రభాతవార్త:*

కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయలో బుధవారం జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చిటమట రఘు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు, పేద ప్రజలకు న్యాయం జరగాలంటే ఒక కాంగ్రెస్‌పార్టీతోనే సాధ్యమవు వుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, మైనార్టీ సెల్ అధ్యక్షులు అయూబ్ ఖాన్, ఎంపిటీసీ గుడ్ల శ్రీలత దేవేంధర్, సీనియర్ నాయకులు ఖలీల్ ఖాన్, వావిలాల చిన్న ఎల్లయ్య, వావిలాల నర్సింహారావు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఏజెన్సీలో నాణ్యమైన విద్య ప్రగతి చెందాలి

**-ఉపాధ్యాయులు పాఠ్యాంశాల బోధన మెరుగుపడాలి**
**-సామాజిక అంశాలను ప్రతిభ పోటీలలో అవగాహన కల్పించాలి**
**-ఇంద్రానగరం హై స్కూల్‌లో ఉపాధ్యాయులకు మండలస్థాయి మేళ**
**-ఎగ్జిబీట్‌లు అన్ని అంశాలను బోధపడేవిధంగా ఉండెను**
**-ఉపాధ్యాయుల కృషి, శ్రమ మరువలేని విధంగా ఎగ్జిక్యూట్‌లు**
**-మండల విద్యాశాఖాధికారి యాప సాంబయ్య**



*తాడ్వాయి, ప్రభాతవార్త :*

విద్యపరంగా వెనుకపడిన తాడ్వాయి మండల వ్యాప్తంగా నడుస్తున్న పాఠశాలల్లో నాణ్యమైన విద్య ప్రగతి చెందాలని మండల విద్య అధికారి యాప సాంబయ్య అన్నారు. మండల వ్యాప్తంగా నడుస్తున్న పాఠశాలల్లో ప్రాథమిక పాఠశాల వారీగా హెడ్‌మాస్టర్‌లు, ఉపాధ్యాయులు వారితో పాటు విద్యార్థులు ఒక్కరోజు మేళ నిర్వహణలో భాగంగా మండల కేంద్రంలోని ఇంద్రానగరం హై స్కూల్ ఆవరణలో ఈ కార్యక్రమం నిర్వహణ జరిగింది. ఈ కార్యక్రమానికి మానిటరింగ్ అధికారులుగా రేగా కేశవరావు, జిల్లా స్థాయి మానిటరింగ్ అదికారిగా బద్దం సుదర్శన్‌రెడ్డిలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు మధ్యాహ్నం 2 గంటల నుండి 4 గంటల వరకు ఆయా పాఠశాలల వారీగా ఉపాధ్యాయులు, విద్యార్థులు భోధన అంశాలపైన రూపొందించిన ఎగ్జిక్యూట్‌లను ప్రదర్శించారు. ఈ ఎగ్జిక్యూట్‌లను మండల, జిల్లా స్థాయి మానిటరింగ్ అధికారులు ఎలక్షన్ అధికారులుగా వ్యవహరించి పరిశీలించడం జరిగింది. విద్యభోధనతో పాటు సామాజిక అంశాలను ప్రతిభ పోటీలలో అవగాహన కల్పించాలని సూచించారు. అంతేకాకుండా ఉపాధ్యాయులు బోదించే పాఠ్యాంశాలు బోధనలో మెరుగుపడాలని అన్నారు. ఎగ్జిక్యూట్‌లను రూపొందించడం ఎంతో చక్కగా ఉందన్నారు. ఉపాధ్యాయుల కృషి శ్రమ మరువలేని విధంగా ఎగ్జిక్యూట్‌లను రూపొందించారని కొనియాడారు. ఒక్కరోజు నిర్వహించిన మేళా ఎంతో అద్భుతంగా ఉందన్నారు. ఇదే విధంగా మండల పరిధిలోని అన్ని పాఠశాలల్లో విద్యాభోధన సాగుతే ప్రగతి చెందినట్లేనని అన్నారు. ఈ కార్యక్రమంలో అలెం భాస్కర్, కొర్నిబెల్లి నారా యణ, బి.భాస్కర్, భూక్యా బాబు రావు, కీర్తివంతరావు, చంద్రమౌళి, సీనియర్ హెడ్‌మాస్టర్‌లు ముజాంర్‌అలీ, పాయం మానేశ్వరరావు, రేగా నరేందర్, సమ్మయ్య, మహిళా ఉపాధ్యాయురాళ్ళు, పాల్గొన్నారు.



# దేశ ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న పార్టి కాంగ్రేస్‌పార్టి

*గార్ల, డిసెంబర్28 ప్రభాతవార్త:*

శతాబ్ధ కాలానికిపైగా దేశ ప్రజల సంక్షేమ కోసం, దేశప్రజలకు స్వేచ్ఛాస్వాతంత్ర్యం కోసం తెల్లదొరల నియంత పాలనకు వ్యతిరేకంగా పోరాడి స్వేచ్ఛను తీసుకరావడమే కాక అనంతరం దేశఅభివృద్ధికోసం నిత్యం కృషి చేసినది, భవిష్యత్‌లో అభివృద్ధికి పాటుపడేది ఒక్కకాంగ్రేస్ పార్టి యేనని మండల కాంగ్రేస్‌పార్టి అద్యక్షులు ధనియాకుల రామారావు అన్నారు. కాంగ్రేస్ పార్టి 138వ వ్యవస్థాపక ధినోత్సవాన్ని పురష్కరించుకొని బుధవారం మండల పార్టి ఆద్వర్యంలో మండలంలో వివిధ గ్రామాలలో ఆవిర్భావ ధినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రం లోని నెహ్రూసెంటర్‌లో ఎంపిటిసి మాళోత్ వెంకట్‌లాల్, గుండెబోయిన నాగమణి, మాజిఎంపిటిసి సీనియర్ నాయకులు మండారాము,లు మండల నాయకులతో కలిసి కాంగ్రేస్ పార్టి జెండాను ఆవిష్కరించి కేక్‌కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు దేశ స్వాతంత్ర్య పోరాటంలో, దేశప్రజల శ్రేయస్సు కోసం ప్రాణాలు సైతం త్యాగాలు చేసిన మహనీయులను కలిగిన పార్టి కాంగ్రేస్ పార్టియేనని అన్నారు. ఆమహనీయులు చూపిన మార్గాలను, ఆశయాలను నెరవేర్చుటకు కృషి చేయాలని కోరారు. భవిష్యత్‌లో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రేస్‌పార్టి ఆద్వర్యంలో అధికారంలోకి రావడం ఖాయమని, రాహుల్ గాంధి ప్రధానిగా దేశప్రగతిని ప్రపంచంలో టాప్‌స్థాయిలో నిలపనున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యం చేసి పోరాటాలు సాగించాలని, పార్టి మరింత బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని పెర్కొన్నారు. ఈకార్యక్రమంలో ముల్కనూరు ఎంపిటిసి మాళోత్ వెంకట్‌లాల్, సీతంపేట ఎంపిటిసి గుండెబోయిన నాగమణి, మండల వర్కింగ్ ప్రసిడెంట్ తాళ్ళపల్లి కృష్ణగౌడ్, శంషాద్‌బేగం, మండారాముగౌడ్, చిలకబాబు, గుగులోత్ శ్రీనివాస్, జవ్వాజి శ్రీనివాస్, వశ్యానాయక్, ఎద్దురవి, సురేష్, భీమానాయక్, విఠల్‌నాయక్, కోటటేష్, ఎర్రగడ్డ శ్రీనివాస్‌యాదవ్, మెరుగు వినోద, జనార్ధన్, దీకొండరాము, పర్తియానాయక్, చిన్నా, తదితరులున్నారు.



# పిఆర్‌టియు మండల నూతనకమిటి ఏకగ్రీవంగా ఎన్నిక

## -మండల అద్యక్షులు చింతనిప్పు రమేష్, ప్రధానకార్యదర్శి సోమానినాయక్

*గార్ల, డిసెంబర్28 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన పిఆర్‌టియు మండల కమిటి సమావేశంలో మండల నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని పిఆర్‌టియు జిల్లా అద్యక్షులు సంకా బద్రినారాయణ తెలిపారు. ఈసందర్బంగా ముఖ్యఅతిధిగా, ఎలక్షన్ అధికారిగా వ్యవహరించి గౌరవ అద్యక్షులుగా ఆర్. వెంకట్రావ్ కాగా, మండల అద్యక్షులుగా చింతనిప్పు రమేష్, ప్రధానకార్యదర్శిగా బాణోత్ సోమానినాయక్, అసోసియేట్ ప్రసిడెంట్ భూక్య రమేష్, ఉపాద్యక్షులుగా పి.పద్మావతి, ఎం.వెంకటేశ్వర్లు, కార్యదర్శిగా ఆర్.రాంప్రసాద్, మహిళా కార్యదర్శిగా పి.స్వప్న, జిల్లాశాఖ అసోసియేట్‌గా ఎం.సుందర్‌రెడ్డి, జిల్లా ఉపాద్యాక్షులుగా కె.నాగేశ్వరావు, జిల్లా కార్యదర్శిగా ఇస్లాం సక్రునాయక్,లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు బద్రినారాయణ పెర్కొన్నారు. నూతనకంగా ఎన్నికైన అద్యక్ష, ప్రధానకార్యదర్శి చింతనిప్పు రమేష్, సోమానినాయక్ మాట్లాడుతు మాపై నమ్మకంఉంచి ఏకగ్రీవంగా ఎంపికచేసినందుకు సహకరించిన సంఘంలోని ప్రతిఒక్కరికి కృతజ్ఞలు తెలిపారు. సంఘం బలోపేతానికి కృషిచేస్తు, ఉపాద్యాయుల సమస్యల పరిష్కారానికి అందిరితో కలిసి ఐక్యంగా పోరాటాలు సాగిస్తామన్నారు. ఈకార్యక్రమంలో స ంఘంలోని నాయకులు పాల్గొన్నారు.





# వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలి

## -గిరిజన సంక్షేమశాఖ ఉపసంచాలకులు మంకిడి ఎర్రయ్య

*గార్ల, డిసెంబర్28 ప్రభాతవార్త:*

పదవ తరగతిలో వెనుకబడి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేక తరగతులు నిర్వహించి నూటికి నూరుశాతం ఫలితాలను సాధించే విధంగా ఉపాద్యాయులు కృషి చేయాలని గిరిజన సంక్షేమశాఖ ఉపసంచాలకులు మంకిడి ఎర్రయ్య ఉపాద్యాయులకు సూచించారు. స్థానిక గిరిజన బాలికల ఆశ్రమపాఠశాలలో పదోతరగతిపై బోధన సిబ్బంది నిర్వహిస్తున్న అభ్యసన సామర్థ్యాల 60రోజుల ప్రణాళిక తీరుతెన్నులపై ఆయన బుధవారం సందర్శించి ఆరాతీసి పలు సూచనలు సలహాలు చేశారు. ప్రభుత్వ నిబంధనల మేరకు సకాలంలో ఆయా పాఠ్యాంశాల సిలబస్‌ను పూర్తి చేసి తిరిగి రివిజన్ నిర్వహించాలన్నారు. తరగతి విద్యలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించాలని, వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించి మెరుగుపరచాలన్నారు. పదవ తరగతి విద్యార్థులకు పక్కా ప్రణాళిక ప్రకారం చదివించి నూటికి నూరుశాతం ఫలితాలు సాధజంచే విధంగా ప్రతి ఒక్కరు విధిగా కృషిచేయాలని కోరారు. పాఠశాలకు సంబందించిన పలు నివేధికలను, మద్యాహ్నాభోజన తీరుతెన్నులను పరిశీలించి శుభ్రతలను పాటించి భోజనాన్ని వడ్డించాలని సూచించారు. అనంతరం ప్రభుత్వం ఉచిత ంగా సరఫరా చేసి రగ్గులు, స్వెటర్లను నిర్వహకురాలు కోటేశ్వరి, వార్డెన్ చంద్రసింగ్, లతో కలిసి బాలికలకు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాద్యాయురాలు కోటేశ్వరి, వార్డెన్ చంద్రసింగ్, స్కూల్ కాంప్లెక్స్ రీసోర్స్‌పర్సన్ మాళోత్ బుచ్చానాయక్, బి.శ్రీనివాస్, లక్ష్మీదేవి, ఉపాద్యాయులు, పిడి పద్మ, పిఈటి సుశీల, బాలికలు, తదితరులున్నారు.



# రైతు కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలి

*గార్ల, డిసెంబర్28 ప్రభాతవార్త:*

అప్పుచేసి పెట్టుబడి పెట్టి పండించిన పంట చేతికందకపోవడంతో నిరాశచెంది ఆత్మహత్యకు పాల్పడిన నగరం గ్రామానికి చెందిన గిరిజనరైతు సిద్దబోయిన సత్యనారాయణ కుటుంబాన్ని ప్రభుత్వమే ఆర్ధికంగా ఆదుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక పార్టి కార్యాలయంలో ముఖ్యనాయకులు సమావేశంలో ఆయన మాట్లాడుతు 4లక్షలను అప్పుగా తెచ్చి మిర్చి, మొక్కజొన్న పంటపై పెట్టుబడి పెట్టి కష్టపడి పండించగా అనుకున్న రీతిలో పంటచేతికందక పోవడంతో నిరాశచెంది చేసిన అప్పులు తీర్చేస్థోమత లేదని మానసికవేధనకు గురై పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నారని, కుటుంబానికి పెద్దదిక్కు పోవడంతో కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉందని సూచించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పంటభీమా రద్దుచేయడే కాక బ్యాంకు రుణాలు ఇవ్వకపోవడంతో అధికవడ్డీలకు తెచ్చి పెట్టుబడి పెట్టాల్సిన పరిస్థితులు దాపురించాయని, సరియైన పంట చేతికందక తెచ్చిన వడ్డీలు తీరవని మానసిక ఆందోళనకు గురిఅవుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. తక్షణం రైతుకుటుంబాన్ని ఆర్ధిక సహాయం అందించి ఆర్ధికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మాగం లోకేష్, కుమారస్వామి, తదితరులున్నారు.







# కేసముద్రంలో కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

*కేసముద్రం, డిసెంబర్ 28, ప్రభాతవార్త*

కాంగ్రెస్‌పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవ వేడుకను ఆ పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో బుధవారం కేసముద్రం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించిన మండల పార్టీ అధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి, దస్రూనాయక్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర పోరాటంలో కాంగ్రెస్ కీలక పాత్ర పోషించిందన్నారు. దళిత, గిరిజన, వెనుకబడిన వర్గాల వారికి రిజర్వేషన్ల కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అన్నారు. తెలంగాణ ప్రజల ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ఆకాంక్షను నెరవేర్చింది కూడా కాంగ్రెస్‌పార్టీయే అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్‌చైర్మన్ అల్లం నాగేశ్వర్‌రావు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు సారయ్య, అయూబ్‌ఖాన్, సత్యానందం, చందు, నాగరాజు, రఫీఖాన్, వెంకటేశ్వర్లు, మహేందర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతులు బదిలీలు చేపట్టకపోతే ఆందోళనలకు సిద్ధం

*గార్ల, డిసెంబర్28 ప్రభాతవార్త:*

రాష్ట్రంలో సంక్రాంతి సెలవుల్లో ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల పక్రీయకు ప్రభుత్వం పూనుకోవాలని లేని యెడలా పిఆర్‌టియు ఆద్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం ఖాయమని



పిఆర్‌టియు జిల్లా అద్యక్షులు సంకా బద్రినారాయణ అన్నారు. సంఘం బలోపేతంలో భాగంగా జిల్లా అద్యక్షులు బద్రినారాయణ ఆద్వర్యంలో బుధవారం మండలంలోని జిల్లాపరిషత్ పాఠశాల, ముల్కనూరు, అంజనాపురం, కెజిబివి, జిల్లాపరిషత్ పోచారం, ఎహెచ్‌ఎస్, తదితర పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వం పిఆర్‌సి విషయాన్ని సంఘంతో చర్చించి అమలు చేయడం జరిగిందని సూచించారు. పాఠశాలలో స్కావేంజర్ పోస్టులు ఖాళీగా ఉండటంతో ఉపాద్యాయులు, విద్యార్థులు పాఠశాలల పరిసరాలను శుభ్రం చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు. ప్రాధమికవిద్య, ఉన్నతవిద్యపై ప్రత్యేక దృష్టి సారించి విద్య బలోపేతానికి కృషిచేస్తు ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకోవాల్సి బాధ్యత ఉపాద్యాయులపై ఉందని సూచించారు. ఉపాద్యాయుల సమస్యల పరిష్కారం విషయంలో నిరంతరం పోరాడుతుందని, అవసరమైతే కలిసివచ్చే సంఘాలతో కలిసి ప్రభుత్వంపై పోరాటాలకు సిద్ధమని పెర్కొన్నారు. ఈకార్యక్రమంలో మండలశాఖ కార్యదర్శి సిహెచ్ రమేష్, సోమానినాయక్, రమేష్, విశ్రాంత ప్రదానోపాద్యాయులు గుడి రాంప్రసాద్, ప్రధానోపాద్యాయులు ఆర్.వెంకట్రావ్, సీతారామిరెడ్డి, తదితరులున్నారు.

# ఖర్గేన్ కలిసిన బెల్లయ్యనాయక్

*ప్రభాతవార్తప్రతినిది మహబూబాబాద్*

భారతజాతీయ కాంగ్రెస్‌పార్టీ అద్యక్షుడు మల్లికార్జన్‌ఖర్గేను తన నివాసంలో బుదవారం అదివాసీ కాంగ్రెస్ అల్ ఇండియా జాతీయ ఉపాద్యక్షులు బెల్లయ్యనాయక్ కలిసి శుభాకాంక్షలు తెలపి బుకేను అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం అదివాసీ కాంగ్రెస్ జాతీయకమిటితో అద్యక్షుడు ఖర్గే ప్రత్యేక సమావేశమై దేశంలోని ఎస్టీనియోజకవర్గాలో గెలవడం కోసం ఈ కమిటితో చర్చించారు. ప్రత్యేకప్రణాళికను తయారు చెయ్యాలని అద్యక్షుడు అదేశించినట్లు బెల్లయ్య తెలిపారు.



# విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

## ఉన్నతశిఖరాలకు చేరుకోవాలి

## బారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్

*ప్రభాతవార్త ప్రతినిది మహబూబాబాద్*

విద్యార్థిని విద్యార్థులు అవకాశాలను సద్విని యోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని భారతరాష్ట్రపతి అకాంక్షించారు. బుదవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్ భద్రాచలంనుండి (వర్చువల్ విదానం) అన్‌లైన్ ద్వారా స్విచ్ అన్‌చేసి ఇల్లందు నియోజకవర్గం బయ్యారం మండలంలోని నామాలపాడు గ్రామంవద్ద కేంద్రప్రభుత్వం గిరిజన మంత్రిత్వ శాఖ ద్వారా 35కోట్లతో 9ఎకరాల(9.35) స్థలంలో కోఎడ్యూకేషన్ కు నిర్మించిన ఏకలవ్వ మోడల్ రెసిడెన్షియల్ స్కూల ̄నుప్రార ంబించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ దక్షిణ భారత దేశంలోని శ్రీశైలం, భద్రాచ లం దేవాలయాలతో పాటు దేశంలోని ప్రముఖ స్థలంగా చారిత్రాత్మక కట్టడం రామప్ప తన కెంతో నచ్చాయన్నారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామిని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. మారు మూల ప్రాంతాల అభివృద్ధిలో భాగంగా అతి నిరుపేదలయిన గిరిజనులకు నాణ్య మైన విద్యనందించేందుకు ఏకలవ్వ మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంబించడం ఎంతో గొప్ప విషయమన్నారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగ పర్చుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని అకాంక్షించారు. ఇంకా ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర గిరిజన సంక్షేమ, మహిళా శిశుసంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, యంపి మాలోత్ కవితలు పాల్గోన్నారు. నామాలపాడు ఏకలవ్వ పాఠశాలను రాష్ట్రపతి అన్‌లైన్‌ద్వారా ప్రారంబించిన అనంతరం రెసిడెన్షియల్ స్కూల్‌లోని నూతన భవనాలలో కలెక్టర్ శశాంక, ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియనాయక్, జడ్‌పి చైర్‌పర్సన్ అంగోత్ బిందులు జ్యోతిని వెలగించారు. అంతకుముందు ఏకలవ్వ బాలికలు గిరిజన నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో యంపిపి చేపూరి మౌనిక, ఇల్లందు మున్సిపల్ చైర్‌పర్సన్ డి వెంకటేశ్వర్లు, వైస్‌యంపిపి తాతాగణేష్, నామాలపాడు సర్పంచ్ కుంజా రవికిరణ్, యంపిటిసిలు తిరుమల శైలజాప్రభాకర్‌రెడ్డి చెరుకుపల్లి ఉపేంద్ర, సోసైటి చైర్మన్ మూలమదూకర్‌రెడ్డి, రైతుసమన్వయ కమిటి అద్యక్షులు రేఖ ఉప్పయ్య, యంపిడిఓ చలపతిరావు. తహాశీల్దార్ రమేష్, స్కూల్ ప్రిన్స్‌పల్ రవిబాబు, బిఅర్‌ఎస్‌నాయకులు అంగోత్ శ్రీకాంత్‌నాయక్, లక్ష్మన్‌నాయక్, తదితరులు ఉన్నారు.







## రాష్ట్రపతికి స్వాగతం పలికిన ఎమ్మెల్యే సీతక్క

### మేడారం జాతరను జాతీయ పండుగుగా గుర్తించాలి

### దళిత గిరిజనులకు పోడు భూముల పట్టాలివ్వాలి

### రాష్ట్రపతికి వినతి పత్రం అందించిన ఎమ్మెల్యే సీతక్క

*ములుగు, డిసెంబర్ 28, ప్రభాతవార్త :*

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మ రామప్పకు వచ్చిన సందర్భంగా ములుగు ఎమ్మెల్యే సీతక్క స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమెను కలిసి మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ ఆదివాసీ గిరిజన జాతరను జాతీయ పండుగగా గుర్తించాలని రాష్ట్రపతికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విభజన హామీ ప్రకారం ములుగులో గిరిజన యూనివర్శిటీ మంజూరైనప్పటికీ పనులు ప్రారంభం కాలేదని, కనీసం తరగతులు కూడా ప్రారంభం కాలేదని తెలిపారు. ఆసియా ఖండంలోనే అతిపెద్ద జాతరైన మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను జాతీయ పండుగగా గుర్తించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో దళిత, గిరిజనులు, పేదలు 50 ఏళ్ల నుండి పోడు చేసుకుంటున్న భూములకు పట్టాలివ్వాలని, రైతులకు ఫారెస్టు అధికారులు దాడులను నిలిపివేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం హరిత హారం పేరుతో భూములను లాక్కోవడం జరుగుతుందని, ఫారెస్టు అధికారుల దాడులు నిలిపివేయాలని ఆమె పేర్కొన్నారు. గిరిజన అటవీ హక్కుల చట్టం 2006 ప్రకారం రైతుల పోడు భూముల పట్టాలిప్పించేలా ప్రత్యేక చొరవ చూపాలని ఎమ్మెల్యే సీతక్క రాష్ట్రపతిని వినతి పత్రంలో కోరారు.

**ములుగులో కాంగ్రేస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవం...**

ములుగు జిల్లా కేంద్రంలో కాంగ్రేస్ పార్టీ 138 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు బుధవారం కాగ్రేస్ పార్టీ జాతీయ మహిళా ప్రధానకార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు మల్లాడి రాంరెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రేస్ జిల్లా అధ్యక్షులు బానోతు రవి చందర్, బ్లాక్ కాం గ్రేస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, మండల అధ్యక్షులు ఎండీ. చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.



## ధర్నాలు, నిరసనలకు అనుమతి తప్పని సరి

### ..వరంగల్ పోలీస్ కమిషనర్ ఎ.వి రంగనాథ్

*వరంగల్ ప్రభాతవార్త డిసెంబర్ 28:*

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ముందుస్తూ అనుమతి లేకుండా ధర్నాలు, రాస్తారోఖోలు, నిరసన ర్యాలీలకు పాల్పడితే వారి పై చట్టాపరమైన కేసులు నమోదు చేస్తామని వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం ఒక ప్రక్కటన విడుదల చేసారు. ఇక పై రాజకియ పార్టీలు, ప్రజలు, ప్రజా సంఘలుగాని ఎలాంటి ధర్నాలు, రాస్తారోకోలు, నిరసన ర్యాలీలు నిర్వహిస్తే ముందస్తుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలని. అలా కాకుండా ప్రజలతో పాటు ప్రభుత్వ అధికారులు, వాహనదారులను ఇబ్బందులను గురిచేసే విధంగా చట్ట విరుద్ధంగా ఆకస్మికంగా ధర్నాలు, నిరసనలు రాస్తారోఖోల్లో పాల్గొనే వ్యక్తులపై చట్టాపరంగా కేసులను నమోదు చేసి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వ్యక్తుల ఇండ్ల ముందుగాని, ప్రవైయిట్ కార్యాలయాలు, వైద్యశాలతో పాటు ప్రధాన రోడ్డు మార్గల పై ఏవరైనా చట్ట విరుద్ధంగా ముందస్తు అనుమతులు లేకుండా అకస్మికంగా ధర్నాలు, రాస్తారోఖోలు, నిరసనలు పాల్పడటం సరైన మార్గం కాదని. ఏదైనా సమస్య వుంటే సంభంధిత అధికా రులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. అంతేకాని ప్రజ లకు వాహనదారులు, ముఖ్య ంగా ఇటివల కాలంలో కొద్ది మంది వ్యక్తులు వివిధ కారణా లతో మరణించిన వ్యక్తుల మృత దేహాలను ఇల్లు, ప్రభుత్వ కార్య లయం ఆవర ణలో వుంచి మరణానికి కారకులంటూ ఇంటి యజమ నులు, అధికారులను డబ్బులను డిమాండ్ చేస్తూ ఒత్తిళ్లకు గురిచేయడంతో ఆటు ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తూ ప్రజలకు ఇబ్బందులకు గురిచేస్తూ చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నట్లుగా గుర్తిస్తామని కావున ఏదైనా సమస్య వుంటే న్యాయపరంగా అధికారుల దృష్టికి తీసుకపోవాలని కమిషనర్ ప్రజలకు తెలిపారు.



## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

*కేసముద్రం, డిసెంబర్ 28, ప్రభాతవార్త*

స్వయం ఉపాధి కల్పన కొరకు ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఉపాధి పథకాలను ప్రజలు సది ్వనియోగం చేసుకోవాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్, అడిషనల్ కలెక్టర్ అభిలాషఅభినవ్‌లు కోరారు.



జిల్లా పరిశ్రమల కేంద్రం వారి ఆధ్వర్యంలో ప్రధానమ ంత్రి ఉపాధి కల్పన పథకంపై బుధవారం కేసము ద్రంలోని రైతువేదిక భవనంలో నిర్వహించిన అవగాహన సదస్సులో వారు మాట్లాడారు. ప్రభుత్వాలు అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకునే విధంగా అధికార యంత్రాంగం అన్ని చర్యలు చేపడుతున్నదన్నారు. ప్రభుత్వాలు అందిస్తున్న చేయూతతో కష్టపడి పనిచేసి ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరారు. ఈ అవగాహన సదస్సులో ఎంపిపిలు ఓలం చంద్రమోహన్, రావుల నవీన్‌రెడ్డి, ఎంపిడిఓ రోజారాణి, ఎపిఎం రాజీర్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధికారులు, బ్యాంకు మేనేజర్లు పాల్గొన్నారు.

## నర్సరీల నిర్వహణలో తగిన జాగ్రత్తలు పాటించాలి

*కేసముద్రం, డిసెంబర్ 28, ప్రభాతవార్త*

హరితహారం కార్యక్రమం కింద గ్రామాలకు అవసరమైన మొక్కలను అందించేందుకు గ్రామాల నర్సరీలను తగిన జాగ్రత్తలతో నిర్వహించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ అభిలాషఅభినవ్ కోరారు. మండలంలోని బిచ్చానాయక్ తండాలో నిర్వహిస్తున్న గ్రామపంచాయతి నర్సరీని అడిషనల్ కలెక్టర్ బుధవారం సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేసారు. ప్రజలకు కావాల్సిన అన్ని రకాల మొక్కలను నర్సరీలలో అందుబాటులో ఉంచాలని కోరారు. బ్యాగింగ్ సమయంలో, విత్తనాలు వేసే సమయంలో జాగ్రత్త వహించాలన్నారు. బిచ్చానాయక్ తండా నర్సరీ నిర్వహణ పట్ల అడిషనల్ కలెక్టర్ సంతృప్తిని వ్యక్తం చేసారు. రణపాల లాంటి ఔషధ మొక్కలను అందుబాటులో ఉంచడాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రోజారాణి, పిఎస్ నాగార్జున, ఎఫ్ఎ ఎన్.రమేష్, వనసేవక్ బాషా పాల్గొన్నారు.



## 2023-24సంవత్సరం జిల్లావార్షిక బడ్జెట్ రూ.3042.90కోట్లు

### జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జిల్లా కలెక్టరేట్ కార్యాలయ కాన్ఫరెన్స్‌హాల్‌లో బుధవారం జిల్లాస్థాయి డీసీసీ, డీఎల్ఆర్సీ సమావేశానికి ముఖ్యఅతిథిగా కలెక్టర్ సిహెచ్ .శివలింగయ్య హాజరై మాట్లాడుతూ జిల్లాలో క్రాఫ్ లోన్స్‌కింద 492.19కోట్లు, టర్మ్‌లోన్స్ 241.51కోట్లు, ఎమ్మెస్ఎంఈ 80.29కోట్లు, మొత్తం వార్షిక ప్రణాళిక 2838.92కోట్లు కాగా, 1148.79కోట్లు రుణాలు మంజూరు చేసినట్లు మిగతా రుణ లక్ష్యం త్వరగా పూర్తి చేయాలని బ్యాంకర్లను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ ప్లాన్స్ పెండింగ్ యూనిట్స్, పీఎం ఈజీపీ పెండింగ్ యూనిట్స్ త్వరగా పూర్తి చేయాలని అన్నారు. పీఎం ఎఫ్ఎం ఈ కింద 310యూనిట్లను లక్ష్యసాధన కాగా, ఇప్పటివరకు 110యూనిట్లు మంజూరు అయినట్లు మిగతా యూనిట్స్ ఫిబ్రవరి మాసంలో పూర్తి చేయాలని అన్నారు. కొత్తగా సీఎస్సీ 100 యూనిట్స్ జిల్లాలో మంజూరు చేయుటకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ ఫుడ్ ప్రాసెసింగ్, టర్మ్‌లోన్స్, ఎమ్మెస్ ఎంఈ, చిన్నపరిశ్రమ, స్వయంసహాయక సంఘాల, పీఎంజీఎస్, విద్యారుణాలు, హౌసింగ్‌రుణాలు, ముద్రలోన్స్, ఎస్సీ, బీసీ, మైనార్టీ, కార్పోరేషన్, మెప్మారుణాలు లక్ష్యసాధన పూర్తి చేయాలని బ్యాంకర్లను, సంబంధిత జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికోసం రాయితీ రుణాలు తదితర రుణాలను అందిస్తుందని వాటి ప్రాముఖ్యత క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించి వాటిని సద్వినియోగం చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోరారు.